# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

శనివారం, ఆగస్టు 15, 2026 | సంపుటి - 20 | సంచిక 318 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

### ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు

### నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల

సంగారెడ్డి : ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారుతోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు కార్డులు అందచేయ నున్నారు.

2






## చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

### విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన

### నర్సరీ నుంచి బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు

### కులరహితంగా అందరికీ ఒకే విద్యకోసం కృషి

### గత ప్రభుత్వం కుల విద్యల పేరుతో విద్యకు దూరం చేసింది

### పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్

హైదరాబాద్ : చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. ఇంతకాలం తర్వాత కూడా పూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. 2లో

## గోదావరి పుష్కర పనుల్లో అలసత్వం తగదు



### సెప్టెంబర్ మొదటివారంలో పనులు మొదలు కావాల్సిందే...

### ఆగస్టు చివరి నాటికి టెండర్ పక్రియ పూర్తి చేయాల్సిందే

### నాణ్యతలో రాజీ పడొద్దు... ఏర్పాట్లలో శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి

### గోదావరి పుష్కరాల కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో శ్రీధర్ బాబు ఆదేశాలు

హైదరాబాద్ : 'గోదావరి పుష్కరాలు–2027' నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులను ప్రారంభ మయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ పక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'గోదావరి పుష్కరాలు 2027' కేబినేట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు

## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

### వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి

### జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



2

న్యూఢిల్లీ : భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో యవాత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు.




## ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్

### క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు

### ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

### క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం

### స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు

### ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం

### తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం

హైదరాబాద్ : రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తరువాయి 2లో

## మహనీయుల స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన



### పూలే దంపతుల ఆశయ సాధనలో ప్రజా ప్రభుత్వం

### దేశానికే ఆదర్శంగా తెలంగాణలో శాస్త్రీయంగా కులగణన

### రాష్ట్రంలో 56 శాతం మేర ఉన్న బడుగు, బలహీన వర్గాలు

### ఏడాదిలోనే 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం

### విద్యా, సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నాం

### విగ్రహాల ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కంకణబద్ధులై పని చేస్తున్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ ఫోటో పెట్టాలి

### అన్ని సరుకులను ప్రజలకు ఇవ్వాలి

### బిజెపి ఎంపి రఘునందన్ రావు డిమాండ్



న్యూఢిల్లీ : తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు. కేంద్రమే అధిక మొత్తంలో బియ్యం వాటా ఇస్తోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో



## ఏపీ డ్వాక్రా సభ్యులకు పీఎంఎఫ్ఎంఇ

### ఆహార శుద్ధి రంగంలో సరికొత్త అవకాశాలు

### రు. 3 లక్షల వరకు యూనిట్ వ్యయంతో యూనిట్ ఏర్పాటు

### స్త్రీనిధి రుణంతో పీఎంఎఫ్ఎంఇ సబ్సిడీ

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి : డ్వాక్రా మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్ది... వారు ఉద్యోగం కోరుకునే స్థాయి నుంచి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవా సాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ పథకాన్ని స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌తో అనుసంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2లో

## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత



### వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ

### నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి

### డేటా సెంటర్లకు నీటి సరఫరాపై దుష్ప్రచారం

### అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం

### - జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి : రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా ఉండాలని సూచించారు. తరువాయి 2లో

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు


సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్దిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనై నా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది. జిల్లాల్లో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస్‌ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

## మహనీయుల స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. సామాజిక అసమానతలను పారద్రోలి, అనగారిన వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలనే లక్ష్యంతో జీవితాంతం కృషి చేసిన మహానుభావులు పూలే దంపతులని ఆయన కొనియాడారు. వారి విగ్రహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. ఈ విగ్రహాల ఆవిష్కరణ ద్వారా బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామన్నారు. పూలే ఆశయాలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేస్తున్న ఏకైక ప్రజా ప్రభుత్వం తమదేనని ఆయన ఉద్ఘాటించారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయమైన గణాంకాలు అవసరమని గతంలో అనేకసార్లు న్యాయస్థానాలు చెప్పినప్పటికీ, గతంలో ఏ ప్రభుత్వమూ ఆ సాహసం చేయలేదన్నారు. కానీ, దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో శాస్త్రీయంగా కులగణన (సోషియో, ఎకనామిక్, పొలిటికల్ సర్వే) చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో బలహీన వర్గాలు 56 శాతం ఉన్నారని తేల్చామని, ఈ శాస్త్రీయ గణాంకాల ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయబోతున్నామని స్పష్టం చేశారు. త ప్రభుత్వ హయాంలో జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను కేవలం 300 మందికే ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆ సంఖ్యను 700లకు పెంచినట్లు తెలిపారు. దశాబ్దాలుగా సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు లేవని సభలో ఆర్. కృష్ణయ్య ప్రస్తావించిన అంశంపై ఆయన స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం ఏడాది కాలంలోనే ఒక్కో భవనానికి రూ. 200 కోట్లు కేటాయించి, రాష్ట్రవ్యాప్తంగా 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పినట్లుగా.. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసుకునేది వారి మార్గంలో ప్రయాణించి, వారు చెప్పిన సిద్ధాంతాలను అమలు చేసేందుకు స్ఫూర్తి పొందడానికేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఆ మహానుభావుల స్ఫూర్తి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో చాలా స్పష్టంగా కనిపిస్తోందని, వారి విగ్రహావిష్కరణలో పాలుపంచుకునే అవకాశం రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## గోదావరి పుష్కర పనుల్లో అలసత్వం తగదు

కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా...కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశర చేశారు. అనంతరం కేబినేట్ సబ్ కమిటీ ఛైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వేయి కోట్లు కేటాయించిందన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాలకు ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమైన ప్రాంతాల్లో... ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలా అని... నాణ్యతలో రాజీ పడొద్దని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. వర్క్ ప్రోగ్రెస్ ను రోజువారీగా తెలుసుకునేలా ప్రత్యేక డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తేవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. అన్ని శాఖలు సమష్టిగా పని చేస్తేనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పుష్కరాలు విజయవంతం అవుతాయన్నారు. శాఖల మధ్య సమన్వయం లోపం తలెత్తకుండా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలన్నారు. ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ మిస్ అయితే వెంటనే గుర్తించి, లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, పండితులను పుష్కర ఏర్పాట్లలో తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను ముందుగానే గుర్తించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. కేబినేట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలు, సూచనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని... అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.




# చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని, ముందుగానే నిధులు అందించే విధానాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు.ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏ కళాశాలా అడ్డుకోలేని విధంగా చర్యలు చేపడుతున్నామని రేవంత్ అన్నారు. సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని ఆయన స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైఫండ్ ఇస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం మార్కులు, డిగ్రీలు సరిపోవని, నైపుణ్యాలూ అవసరమని అన్నారు. గ్రూప్-1 నియామకాల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో అవకాశాలు లభించాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. సిరాజ్, నిఖజ్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో, తానూ అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకొస్తే నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించామని చెప్పారు. దేశంలో బీసీ జనగణన చేపట్టడానికి ఎవరూ ధైర్యం చేయలేదని, బ్రిటిష్ పాలన తర్వాత తొలిసారిగా బీసీల లెక్క తేల్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని తెలిపారు. కులగణనలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు పాల్గొనకుండా వ్యతిరేకించారని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించాలంటే వారి జనాభా లెక్కలు తెలియాలని, అందుకే కులగణన చేపట్టామని సీఎం వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీసీలు చదువుకుని ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా? అని ప్రశ్నించారు. 'చదువు ఒక్కటే తలరాతలను మారుస్తుంది. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం' అని సీఎం అన్నారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలపడానికి విద్యే మార్గమని పేర్కొన్నారు. జ్యోతిబా పూలే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనదేనన్నారు. 'మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకే ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా పులే విధానాలను కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలు ఒకే చోట చదువు, జీవించడం ద్వారా కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ముందే జమ చేస్తున్నాం. ఈ ఏడాది నుంచే దీన్ని అమల్లోకి తెచ్చాం. కళాశాలల్లో ప్రవేశాలు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లో ఫీజు జమ అవుతుందన్నారు.

## ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్

ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించన్నట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజక వర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని విద్యుత్తు వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్-2 పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందనుంది. గూడెం దొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్‌స్టలెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత



రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార-జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు. డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

## ఏపీ డ్వాక్రా సభ్యులకు పీఎంఎఫ్ఎంఇ

కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో అర్హత కలిగిన డ్వాక్రా మహిళలు రు. 3 లక్షల వరకు యూనిట్ వ్యయంతో ఆహార శుద్ధి యూనిట్లను స్త్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చుని, పథకం కింద లభించే క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ అందుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకంలో మహిళలు పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, చిరుధాన్యాలు, పప్పులు, మసాలాలు, పచ్చళ్లు, పిండి పదార్థాలు, స్నాక్స్ వంటి స్థానిక ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చుని.. ప్రతి జిల్లాలోని జిల్లా సమాఖ్యలను డీఆర్‌ఓలుగా పరిగణించి, వారి ద్వారా ఆసక్తి, సామర్థ్యం ఉన్న డ్వాక్రా మహిళలను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ఎంపికైన మహిళలకు ముడిసరుకు సేకరణ, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం తరపున కల్పిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు కేవలం రుణం ఇవ్వడమే కాకుండా, వారి వ్యాపారం విజయవంతం అయ్యే వరకు ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ మహిళలు కూడా పారిశ్రామిక వేత్తలుగా తయారు కావడంతో పాటు ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన డ్వాక్రా మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం అభివృద్దితో పాటు పలువురికి ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు.తాజాగా లోక్‌సభలో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు మనదేశంలోనే జరుగుతున్నాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులపై మోడీ ఫోటో పెట్టాలి

ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదేవిధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## భారత్ సహనాన్ని బలహీనతగా భావించవద్దు

**ఆపరేషఫన్ సిందూర్ ఇంటర్వ్యూలో అజితో దోభాల్**

న్యూఢిల్లీ,ఆగస్ట్14 : భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ డోభాల్ ఈ డాక్యుసిరీస్‌లో పలు కీలక వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ డోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టాగ్గ÷ట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు. 'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాము. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్కైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు. డోభాల్‌తో పాటు ఈ ఆపరేషన్ వెనకున్న పలువురు అధికారులు తమ అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో వెల్లడించారు. శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీలో, డిస్కవరీ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత్ గతేడాది మే7న ఆపరేషన్ సిందూర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పలు ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆ తరువాత 88 గంటల పాటు ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. మే 10న పాక్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది

## డబుల్ ఇళ్లపై ఎందుకీ విమర్శలు

**మాతో వస్తే నిజాలు ఏమిటో చూపిస్తాం**

**సిఎం రేవంత్‌కు మాజీమంత్రి తలసాని సవాల్**

హైదరాబాద్,ఆగస్ట్14 : బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తిప్పికొట్టారు. దమ్ముంటే తమతో వస్తే తాము కట్టిన ఇండ్లను, ఉంటున్న ప్రజలను చూపిస్తామని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తలసాని మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో 69 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బీఆర్ఎస్ హయాంలోనే పూర్తి చేశామని గుర్తు చేశారు. ఢిల్లీలో ఐఏఎస్,ఐపీఎస్ ఆఫీసర్ల క్వార్టర్స్ ఈ విధంగా లేవని నాటి గవర్నర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మెచ్చుకున్నారని తెలిపారు. కొల్లూరులో ఒక్క చోటే 16 వేల ఇండ్లను కట్టామని వెల్లడించారు. నాటి డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్, ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చూపించిన విషయాన్ని చూపించామని వెల్లడించారు. కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్ యూనిట్ కాస్ట్ రూ. 9.50 లక్షలు కాగా లబ్దిదారుడికి ఉచితంగా అందించామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇస్తామని అంటున్న ఇందిరమ్మ ఇళ్లకు లబ్దిదారుడు 6 లక్షలు కట్టాలని అంటోందని, అప్లికేషన్ కు మరో 10 వేలు ఇవ్వాలని మెలిక పెట్టారని ఆరోపించారు. ఒక్కో లబ్దిదారుడికి ఎన్ని గజాల్లో నిర్మించి ఇస్తారోనన్న విషయాన్ని ఎక్కడా ప్రస్తావించలేదని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్లికేషన్ కు 10 వేల రూపాయలు వసూలు చేసి ఇండ్లను ఇవ్వలేదని విమర్శించారు. పేదవారి భూములను, ఇండ్లను 22 ఏ ద్వారా నిషేదిత జాబితాలో పొందుపరిచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఆరోపించారు. ఏమి తెలియనట్లు 22 ఏపై మీ భూమి మీకే ఇప్పిస్తా అని సీఎం ప్రకటించడం ఆయన ద్వంద్వవైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల భూమి ప్రజలకు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు. 22 ఏలో ఉన్న భూములను ఎత్తివేసేందుకు 30 నుంచి 40 శాతం కమిషన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. బాధ్యత గల సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి క్షుద్ర పూజల గురించి మాట్లాడడం శోచనీయమని అన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్ర

**జాతీయ సమైక్యత, మత సామరస్యం, సద్భావన సందేశంతో సాగిన యాత్ర**

కామారెడ్డి, ఆగస్టు 14 : దేశ ఐక్యత, మత సామరస్యం, జాతీయ సమగ్రతను చాటుతూ కొనసాగుతున్న 35వ రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్రకు కామారెడ్డి పట్టణంలో ఘన స్వాగతం లభించింది. కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులకు ఘన స్వాగతం పలికారు. 2026 ఆగస్టు 9న శ్రీపెరంబుదూర్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మీదుగా సాగుతూ ఆగస్టు 20న న్యూఢిల్లీలో ముగియనుంది. దేశ నిర్మాణంలో మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యత, మత సామరస్యం, దేశ సమగ్రత కోసం ఆయన కలలను ప్రజల్లోకి తీసుకెళ్లడం యాత్ర ప్రధాన ఉద్దేశ్యం అన్నారు నేతలు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ఐక్యతే బలం.. సద్భావనే దేశ ప్రగతికి పునాది" అనే సందేశంతో రాజీవ్ జ్యోతి సద్భావనా యాత్ర ముందుకు సాగింది.

# సిఎం రేవంత్ రెడ్డి భూ కుంభకోణం

### సోదరుడి కంపెనీకి ఐదెకరాలు కేటాయింపు

### లోకాయుక్తలో బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు




హైదరాబాద్,ఆగస్ట్14 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ భూ కుంభకోణం పై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు లోకాయుక్తకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ , ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ , ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ , ఎమ్మెల్సీ కోటి రెడ్డి , కార్పొరేషన్ మాజీ చైర్మన్ కృష్ణక్, లీగల్ సెల్ అడ్వకేట్ లలిత రెడ్డి, విశ్వేశ్వర్ , కళ్యాణ్ తదితరులు లోకాయుక్త జస్టిస్ ఏ.రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సీఎం తమ్ముడు కొండల్ రెడ్డి 'టెస్సెరాక్ట్' కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ. 200 కోట్ల విలువైన భూములను కేటాయించారని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో 5 ఎకరాల ప్రజా భూమిని కేవలం రూ. 7 కోట్లకు దారాదత్తం చేశారని విమర్శించారు. ఏరోస్పేస్ కంపెనీ అని చెప్పుకుంటున్న టెస్సెరాక్ట్ చెల్లించిన మూలధనం కేవలం రూ. లక్ష మాత్రమేనని, టెస్సెరాక్ట్ కంపెనీ అధికారిక బోర్డు నివేదిక ప్రకారం కంపెనీలో ఉద్యోగుల సంఖ్య 'సున్నా' అని తేలిందని దాసోజు శ్రావణ్ ఆరోపించారు. నివాస ఎ÷-లాట్ అడ్రస్‌తో నడుస్తున్న కంపెనీకి రూ. 200 కోట్ల విలువైన డిఫెన్స్ భూములు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీయడంతో రాత్రికి రాత్రే వెబ్‌సైట్‌లో వివరాలను మార్చేశారని తెలిపారు. సీఎం సోదరుడు కొండల్ రెడ్డి చైర్మన్‌గా, సీఎం మేనల్లుడు నయన్ రెడ్డి సీఈవోగా ఉన్నారని లోకాయుక్తకు ఆధారాలు సమర్పించామ ని వెల్లడించారు. మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో అబద్ధాలు చెబితే, కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ భూ కేటాయింపులను స్వయంగా ఒప్పుకున్నారని వివరించారు. రికార్డుల్లో కొండల్ రెడ్డి పేరు లేకుండా బినామీలను పెట్టారని ఆరోపించారు. కర్ణాటక 'ముడా' తరహాలోనే తెలంగాణలో టెస్సెరాక్ట్ భూ కుంభకోణం సాగిందని దుయ్యబట్టారు. టెస్సెరాక్ట్ భూ కేటాయింపులను వెంటనే నిలిపివేసి రద్దు చేయాలని , సీఎం రేవంత్ రెడ్డి పాత్రపై విచారణ కోసం నివేదికను గవర్నర్‌కు పంపాలని డిమాండ్ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు, టీజీఐఐసీ అధికారులపై అవినీతి నిరోధక చట్టం, బీఎన్ఎస్ సెక్షన్ల కింద విచారణకు బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

**నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు**

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్**

న్యూఢిల్లీ : నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ। ÷ాబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ాఅః౦) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన ప్రక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷-లళెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## పేద విద్యార్థుల సంక్షేమం గాలికొదిలారు

**నల్లగొండలో బిసి విద్యార్థి సంఘం ఆందోళన**

నల్లగొండ,ఆగస్ట్14 : నల్లగొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదురుగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఆచరణలో మాత్రం పేద విద్యార్థుల సంక్షేమాన్ని సంపూర్ణంగా గాలికి వదిలేసిందన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా, ఆగస్ట్ 15 జాతీయ పండుగ వేళ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లు అందించకపోవడం పాలకుల తీవ్ర నిర్లక్ష్యానికి, పరాకాష్టకు సజీవ సాక్ష్యమని దుయ్యబట్టారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు 9 రకాల నాణ్యమైన వస్తువులతో 'సీఎం కిట్' అందిస్తామని ప్రచార ఆర్భాటం చేసిన పాలకులు, ఆచరణలో మాత్రం రూపాయి కూడా కేటాయించకుండా విద్యార్థులను మోసం చేశారని చెప్పారు. కార్పొరేట్ విద్యకు కొమ్ముకాస్తూ, ప్రభుత్వ బడులను సంపూర్ణంగా నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే నిధుల కేటాయింపులో, కనీస వసతుల కల్పనలో ప్రభుత్వం ఈ రకమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన నిమ్మకు నీరెత్తిన వైఖరిని వీడి, యుద్ధ ప్రాతిపదికన నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ నాణ్యమైన యూనిఫామ్‌లు, 'సీఎం కిట్'లను తక్షణమే పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సమీకరించి నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి, విద్యాశాఖ అధికారుల కార్యాలయాల దిగ్బంధనం, రాష్ట్రవ్యాప్త ఉధృత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బిసి యోజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనంత నాగరాజుగౌడ్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే ఖమ్మం అభివృద్ధి

**మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం,ఆగస్ట్14 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఖమ్మం జిల్లా అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం 80వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలే స్ఫూర్తిగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, ఉపాధి రంగాల్లో అనేక కీలక కార్యక్రమాలను బీఆర్ఎస్ హయాంలో చేపట్టామని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాను మంత్రిగా ఖమ్మం ప్రజల ప్రయోజనాలను, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనేక అభివృద్ధి పనులను చేపట్టామని వివరించారు. ఖమ్మం జిల్లాలో సాగునీటి విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని సీతారామ ఎత్తిపోతల పథకం, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యాన్ని విస్తరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ, సాగునీటి వనరుల బలోపేతం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సురక్షిత తాగునీరు అందించామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం నగరం, జిల్లా పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాదులు ఏర్పడ్డాయని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆకస్మిక తనిఖీ

**సిబ్బంది నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు**

బిచ్కుంద, ఆగస్టు 14 : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో విధుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సమయానికి విధులకు హాజరుకాని సిబ్బంది వివరాలను పరిశీలించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, హాజరు పట్టికను స్వయంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, విధుల్లో నిర్లక్ష్యం సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అంశంపై కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆసుపత్రిలో వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది సమయపాలన, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఇకపై మరింత కఠినంగా పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## రాహుల్ వ్యాఖ్యలపై విదేశాంగశాఖ సీరియస్

**మోడీ విదేశాంగ విధానంపై రాహుల్ ఎద్దేవా**

**తీవ్రంగా తప్ప పట్టిన బిజెపి**

న్యూఢిల్లీ,ఆగస్టు14 : ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిపై రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలపై కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఈ అంశంపై విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేసింది. 'భారత్.. ఇటలీతో బలమైన సంబంధాలు కలిగి ఉందని, దీనిని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొంది. రెండు దేశాల మధ్య స్నేహం, ద్వైపాక్షిక సంబంధాలకు పరస్పర గౌరవం, అవగాహన ముఖ్యమని వెల్లడించింది. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ నాయకులను కౌగిలించుకోవడంపై విమర్శలు చేస్తూ, ప్రధాని విదేశాంగ విధాన నిర్వహణను ఎగతాళి చేసినందుకు రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడింది. ఆ కాంగ్రెస్ ఎంపీ 'సంస్కారహీనమైన, అసభ్యకరమైన' భాషను ఉపయోగించారని, ప్రతిపక్ష నాయకుడి పదవి గౌరవాన్ని తగ్గించారని దుయ్యబట్టింది. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీనియర్ నేత సందీప్ దీక్షిత్‌ను నకిలీ కౌగిలింత (ఓనీఙ్ ఊబీణ)తో పలకరించారు. ప్రధాని మోదీ విదేశీ నాయకులను కౌగిలించుకునే వైఖరిని ఎద్దేవా చేస్తూ రాహుల్ గాంధీ ఈ చర్యలు చేశారు. రాజనీతిని కేవలం ఒక నటనగా మోదీ తగ్గిస్తున్నారని రాహుల్ విమర్శించగా, మధ్యలో సందీప్ దీక్షిత్ ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ప్రస్తావన తీసుకువచ్చారు. దానికి రాహుల్ కూడా సరదాగా స్పందించడం రాజకీయ దుమారానికి దారితీసింది.

## సోషల్ మీడియా పోస్టులపై జాగ్రత్త

**అతిగా అనవసర విషయాలపై జోక్యం తగదు**

**పార్టీ శ్రేణులకు పవన్ కళ్యాణ్ హితవు**

అమరావతి,ఆగస్టు14 : సోషల్‌మీడియాలో విభిన్నమైన అంశాలపై మాట్లాడే సమయంలో, పోస్టులు పెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమ పార్టీ శ్రేణులకు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం భాషను ఉపయోగించడం మంచిది కాదన్నారు. ప్రసార మాధ్యమాలు, సోషల్‌మీడియాలో మాట్లాడే సమయంలో పార్టీ నేతలు, జన సైనికులు, వీర మహిళలు కచ్చితంగా పార్టీ నిర్దేశిరచిన మార్గదర్శకాలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లొద్దు. పార్టీల సిద్ధాంతాలు, మార్గదర్శకాలకు అనుగుణంగానే స్పందించాలి. ఏదైనా విషయంపై మాట్లాడే సమయంలో ఆవేశాలకు గురికావొద్దు. అసభ్య పదజాలాన్ని వాడొద్దు. మహిళలను గౌరవించి మాట్లాడండి. పార్టీ అంతర్గత విషయాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడొద్దు. పార్టీ భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడే వారిని ఉపేక్షించం. పార్టీ క్రమశిక్షణకు విఘాతం కలిగించేలా, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండండి. వారి ప్రభావానికి లోనవ్వొద్దు. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా మాట్లాడాలి. రాజకీయ శత్రువుల సోషల్ మీడియా ప్రచార వలలో చిక్కుకోవద్దు. పార్టీలో అంతర్గత విభేదాలు సృష్టించే కుట్రలను తిప్పికొట్టాలి. పార్టీ అభ్యున్నతి, కష్టపడి పనిచేసే వారి సంక్షేమం పార్టీ దృష్టిలో ఉంటుంది. సోషల్ మీడియాలో రకరకాల విష ప్రచారాలను తిప్పి కొట్టండి' అని పవన్ పిలుపునిచ్చారు.

## జిల్లాలో 5.77 లక్షల మంది రేషన్ లబ్దిదారులు

**స్మార్ట్ కార్డులు అందించేందుకు ఏర్పాట్లు**

రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్14 : రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1.96 లక్షల కార్డులు ఉండగా, 5.77లక్షల మంది లబ్దిదారులు ఉన్నారు. ఇందులో ఆహార భద్రత కార్డులు 182444 ఉండగా, 5419144 మంది లబ్ది దారులు ఉన్నారు. అంత్యోదయ అన్నయోజన కార్డులు 13827 ఉండగా, 35428 మంది లబ్దిదారులు ఉన్నారు. అన్నపూర్ణయోజన కార్డులు 199 ఉండగా 205 మంది లబ్దిదారులు ఉన్నారు. జిల్లాలో రేషన్‌కార్డుల్లో బోయిన పల్లిలో 13326 కార్డులు, చందుర్తిలో 12253 కార్డులు, గంభీరావుపేటలో 15927 కార్డులు, ఇల్లంతకుంటలో 17367కార్డులు, కోనరావుపేటలో 15713కార్డులు, ముస్తాబాదులో 16661కార్డులు, రుద్రంగిలో 5529 కార్డులు, సిరిసిల్లలో 30526 కార్డులు, తంగళ్ళపల్లిలో 16128 కార్డులు, వీర్నపల్లిలో 4814 కార్డులు, వేముల వాడలో 22171 కార్డులు, వేములవాడ రూరల్ 8471 కార్డులు, ఎల్లారెడ్డిపేటలో 17584 కార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో లబ్దిదారుల్లో బోయినపల్లిలో 37711 మంది లబ్దిదారులు, చందుర్తిలో 35413 మంది లబ్దిదా రులు, గంభీరావుపేటలో 49380 మంది లబ్దిదారులు, ఇల్లంతకుంటలో 49257 మంది లబ్దిదారులు, కోన రావుపేటలో 46236 మంది లబ్దిదారులు, ముస్తాబాద్ లో 49257 మంది లబ్దిదారులు, రుద్రంగిలో 17551 మంది లబ్దిదారులు, సిరిసిల్లలో 9161 మంది లబ్దిదా రులు, తంగళ్ళపల్లిలో 46445మంది లబ్దిదారులు, వీర్నపల్లిలో 15119మంది లబ్దిదారులు, వేములవాడలో 66475 మంది లబ్దిదారులు, వేములవాడ రూరల్‌లో 24272 మంది లబ్దిదారులు, ఎల్లారెడ్డిపేటలో 51267 మంది లబ్దిదారులు ఉన్నారు. వీరందరికి స్మార్ట్ కార్డులు అందనున్నాయి.

## నేరాల స్వరూపం మారుతోంది

**సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో అవేర్‌నెస్**

**రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన**

**డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడి**

హైదరాబాద్ : నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సురక్ష కా తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌ను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ తెలిపారు. కొన్నేళ్ల క్రితం వరకు ఫిజికల్ దోపిడీలు జరిగేవని.. కానీ ఇప్పుడు నార్కోటిక్, సైబర్ నేరాలు పెరిగాయని వెల్లడించారు. నార్కోటిక్స్ బారినపడి విద్యార్థులు, యువకులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఫిర్యాదు చేయడానికి కూడా వెనకాడుతున్నారని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఎవరు ఏం అనుకుంటారోనని బయటకు కూడా చెప్పుకోవడం లేదని డీజీపీ అన్నారు. తాము 40 రకాల సైబర్ నేరాలను గుర్తించామని తెలిపారు. ఇందులో ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ ఉంటున్నాయని వివరించారు.

# సంపాదకీయం

## దేశవిభజన ఒక చీకటి అధ్యాయం !

స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ చంకలు గుద్దుకుంటుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో తామే పాల్గొన్నామన్న భావన వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటారు. నిజానికి ఎందరో మహానుభావులు ఉద్యమించారు. లక్షల మంది అసువులు బాసారు. అన్నింటికి మించి కాంగ్రెస్ చేసిన దుర్మార్గం కారణంగా దేశం రెండు ముక్కలయ్యింది. లక్షలాది మంది శవాల మీద జెండా ఎగరేశారు. ఓ రకంగా ఆగస్ట్ 14 , 1947 కాళరాత్రి అని చెప్పకతప్పదు. 1947 ఆగస్టు 14 ఉదయం. ఒకవైపు కరాచీలో పాక్ అనే కొత్త దేశం పురుడుపోసుకుంటోందన్న సంబరాలు, మరోవైపు ఢిల్లీలో దశాబ్దాల పారతంత్రం వీడి స్వాతంత్ర్యపు వెలుగులు విరజిమ్మబోతున్నాయన్న సంబరం..కానీ, పంజాబ్, బెంగాల్‌లలోని లక్షలాది ఇళ్లలో మాత్రం హర్షాతిరేకాలు లేవు.. కేవలం కంటిమీద కునుకు లేని భయం, గుండెల్ని పిండేసే అనిశ్చితి మాత్రమే అక్కడి ప్రజల్లో కనిపించింది. దానికి కారణం తెల్లారితే తమ ఊరు, తమ ఇల్లు ఏ దేశంలో ఉంటాయో అక్కడ ఎవరికీ తెలియని దుర్భరమైన పరిస్థితి. సరిహద్దులను నిర్ణయించే బాధ్యతను బ్రిటీష్ న్యాయవాది జాన్ రెడ్‌క్లిఫ్‌కు అప్పగించినప్పటికీ, ఆయన గీసిన ఆ వినాశకరమైన గీత ఆగస్టు 14న బయటకు రాలేదు. ఆ తుది నిర్ణయాన్ని ఆగస్టు 17 వరకు దాచిపెట్టారు. అంటే అర్ధరాత్రి రెండు దేశాలు స్వతంత్రంగా మారినప్పటికీ, వేలాది కుటుంబాలకు తమ సొంత ఇల్లు భారత్‌లో ఉందో, పాకిస్థాన్‌లో ఉందో తెలియని ఒక విచిత్రమైన, విషాదకరమైన పరిస్థితిలో7 ఉండిపోయారు. విభజన ప్రకటన ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆందోళన నింపింది. అందుకే ఆగస్టు 14 భారత దేశానికి ఒక చీకటి రోజుగా పరిగణిస్తారు. ఇది స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన దానికన్నా పెను విషాదాన్ని నింపింది. ఒక రకంగా చెప్పాలంటే 1947 ఆగస్టు 14 రాత్రి కేవలం భారత్‌ను చీల్చడానికి ఉద్దేశించిన రోజుగానే చూడాలి. దేశాలను విభజించడానికి గీసిన గీతకు ఆనాటి పెద్దలు అంగీకారం తెలపడం నేటికీ జీర్ణించుకోలేని చరిత్రగా మిగిపోతుంది. విభజనకు గీసిన ఒక గీత మధ్య అసలు మనిషి ఎక్కడ నిలబడ్డాడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలి పోయింది. ఈ చారిత్రక ఘట్టాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆగస్టు 14న కరాచీలో ఏం జరిగిందో చూడాలి. ఆ రోజు ఉదయం 9 గంటలకు సింధ్ అసెంబ్లీ భవనం బయట ఉత్సాహంతో జనం కిక్కిరిసిపోయారు. మహమ్మద్ అలీ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే రాచరికపు బగ్గీలో అక్కడికి చేరుకున్నారు. కరాచీలోని రాజ్యాంగ పరిషత్ ప్రత్యేక సమావేశంలో అధికార మార్పిడి ప్రక్రియ అధికారికంగా ముగిసింది. అయితే, మౌంట్‌బాటన్‌కు అక్కడ ఎక్కువ సేపు గడిపే వ్యవధి లేదు. మధ్యాహ్నం 2 గంటలకే ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి భారత్ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. ఇక, కరాచీలో సంబరాలు ముగిసి ఢిల్లీలో అర్ధరాత్రి వేడుకలకు వేదిక సిద్ధమవుతుంటే, పంజాబ్‌లో మాత్రం సరిహద్దు రక్తసిక్తమయ్యింది. విభజన వార్త కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల గుమ్మాల ముందుకు వచ్చింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు తమ ఇళ్లను వదిలి వెళ్లాలో వద్దో తెలియక కొట్టుమిట్టాడారు. పంజాబ్‌లో రైళ్లు నడుస్తున్నాయి, కానీ అవి కేవలం ప్రయాణికులను మాత్రమే కాక, ముక్కలైన జీవితాలను మోసుకెళ్తున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 మధ్య దాదాపు ఏడు లక్షల మంది శరణార్థులు రైళ్ల ద్వారా సరిహద్దులు దాటారని అంచనా. కానీ, అసలు భయానక దృశ్యం ఆగస్టు 17 తర్వాత మొదలైంది. రెడ్‌క్లిఫ్ లైన్ బహిర్గతమయ్యాక, తమ ఊరు పరాయి దేశంలోకి వెళ్లిపోయిందని తెలిసిన దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు కాలినడకన, బస్సుల్లో, రైళ్లలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సరిహద్దులు దాటడం ప్రారంభించారు. మార్గమధ్యంలో శరణార్థుల కాఫిలాలు, రైళ్లపై దాడులు జరిగాయి. దహనమైన, నిశ్శబ్దంగా శవాల దిబ్బగా మారిన రైళ్లు స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ హింసలో 5 నుంచి 10 లక్షల మంది లేదా కొన్ని అంచనాల ప్రకారం 15 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 75 వేల మంది మహిళలు కిడ్నాప్‌లు, లైంగిక హింసకు గురయ్యారు. దేశమంతా ఒకవైపు పండుగ వాతావరణం, మరోవైపు రక్తపాతంతో అల్లకల్లోలంగా ఉంటే, మహాత్మా గాంధీ మాత్రం ఈ వేడుకలకు చాలా దూరంగా కలకత్తాలోని బెలియాఘాటాలో ఉన్న హైదరీ మంజిల్‌లో ఉన్నారు. కలకత్తాలో ఆగస్టు 16-18 మధ్య జరిగిన హింసలో 4,000 మందికి పైగా చనిపోయిన వేళ, గాంధీ అక్కడే ఉండి శాంతి కోసం నిరాహార దీక్షలు చేపట్టారు. బ్రిటిష్ పాలన అధికారికంగా అంతమై, కొత్త పతాకం ఎగిరింది. కానీ, ఆ వెలుగుల వెనుక దట్టమైన చీకటి దాగి ఉంది. ఒకవైపు అధికార మార్పిడి, మరోవైపు కోట్ల మంది నిరాశ్రయుల కాళ్ల నడకలు..శాల దిబ్బలు వంటివన్నీ కళ్లముందు కదలాడాయి. జిన్నా ఎత్తులకు లొంగిపోవడంతో దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. గాంధీ, నెహ్రూలు ప్రేక్షకపాత్ర వహించారు. మారణహోమాన్ని ఆపలేక పోయారు. ప్రజలను నడివీధుల్లో నిరాశ్రయులను చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఆ క్షోభ నుంచి కోలుకోలేదు. స్వాతంత్ర్యం తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న నేటి కాంగ్రెస్ నేతలు ఆనాటి మారణహోమానికి సమాధానం చెప్పగలరా? ఈ విభజన కేవలం కాంగ్రెస్ లొంగుబాటు తీరు వల్లే అని ప్రపంచానికి తెలియదా? దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో విఫలమైన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏమనాలి? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి.

## వ్యవసాయరంగం బలోపేతంతోనే ఆర్థికాభివృద్ధి

### దిగుమతులను తగ్గించి..స్వయం సమృద్ధి సాధించాలి

### వ్యయసాయాధారిత పరిశ్రమలకు ఊతమివ్వాలి



న్యూఢిల్లీ : వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశంలో సమజవనరులు ఉన్నా, ఇంకా దిగుబడులపై ఆధారపడుతున్నాం. వంటనూనెలు, పప్పుల దిగుమతులపై పునరాలోచన చేయాలి. సొంతంగా ఆహారధాన్యాలను ఉత్పతత్ఇ చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలి. కార్పోరేట్లకు ఇస్తున్న రాయితీలను రైతులకు కూడా వర్తింపచేసి పంటలను పండించుకునే దిశగా అడుగులు వేయాలి. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

## అమెరికాలోనూ ఉద్యోగుల కోత

### ట్రంప్ చర్యలతో స్వదేశంలోనూ వ్యతిరేకత

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. సీసీపైనా ఆంక్షలు.. మరోవైపు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాజాగా ఆయన సంతకం చేశారు. అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈ సందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేసి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసీసీ అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలవుతాయి.

## పారిశ్రామిక వేత్తలుగా డ్వాక్రా మహిళలు

అమరావతి,ఆగస్ట్14 : డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల్లో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్(పీఎంఎఫ్ఎంఈ) పథకాన్ని స్త్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌తో అనుసంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో అర్హత కలిగిన డ్వాక్రా మహిళలు రూ.3లక్షల వరకు యూనిట్ వ్యయంతో ఆహార శుద్ధి యూనిట్లను స్త్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ పథకంలో మహిళలు పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, చిరుధాన్యాలు, పప్పులు, మసాలాలు, పచ్చళ్లు, పిండి పదార్థాలు, స్నాక్స్ వంటి ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రతి జిల్లాలోని జిల్లా సమాఖ్యలను డిస్ట్రిక్ట్ రిసోర్స్ ఆర్గనైజేషన్స్‌గా పరిగణించి వారి ద్వారా ఆసక్తి, సామర్థ్యం ఉన్న డ్వాక్రా మహిళలను గుర్తించడం జరుగుతుందన్నారు. మహిళలకు కేవలం రుణం ఇవ్వడమే కాకుండా.. వారి వ్యాపారం విజయవంతం అయ్యే వరకు ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందన్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఆగస్ట్14 : భారత్‌లో బంగారం ధరలు నేడు మరోసారి తగ్గాయి. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడంతో నేడు భారత్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.710 మేర తగ్గింది. గురువారం కూడా పసిడి ధర రూ.1,260 మేర తగ్గిన విషయం తెలిసిందే. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (ఆగస్టు 14) ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,52,890గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ.650ల మేర తగ్గి రూ.1,40,150కు చేరుకుంది. 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,670 వద్ద కొనసాగుతోంది.

## దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

### పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే‌పై మోడీ

న్యూఢిల్లీ : దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. ఈ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. నాడు విభజన గాయాల బాధితులు ప్రియమైన వారిని కోల్పోయారు. అంతులేని బాధను అనుభవించారు. అంతటి భయానక పరిస్థితుల నుంచి ప్రజలు తమ జీవితాలను పునర్నిర్మించుకున్నారు. ప్రతికూలతలను విజయంగా మార్చుకున్నారు. దేశ ప్రగతికి దోహదపడ్డారు. సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించడానికి, వికసిత్ భారత్ నిర్మాణానికి సమష్టిగా కృషిచేసేలా వారి జీవితాలు మనందరికి స్ఫూర్తినిస్తాయని మోదీ పేర్కొన్నారు.


## కరూరు తొక్కిసలాట బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు

### హైకోర్టు తీర్పుపై సుప్రీం కోస్టు స్టే విధింపు

న్యూఢిల్లీ : కరూర్ తొక్కిసలాటలో మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడాన్ని రద్దు చేస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తాజాగా స్టే విధించింది. దీంతో, తమిళనాడు సీఎం విజయ్‌కు స్వల్ప ఊరట లభించినట్లయ్యింది. ఈ కేసులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ కే వినోద్‌లతో కూడిన ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. బాధితులకు నగదు రూపంలో సాయం చేస్తే అభ్యంతరం చెప్పే వారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. కుటుంబంలోని సంపాదన పరుడైన ఒకే ఒక వ్యక్తి మరణిస్తే కుటుంబసభ్యుల్లో ఎవరోకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి అభ్యంతరం చెబుతారా? ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించేందుకు మీరెవరు? అని ప్రశ్నించింది. గతేడాది టీవీకే ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో తొక్కిసలాటలో పలువురు మరణించిన విషయం తెలిసిందే. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టీవీకే అధినేత విజయ్ మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ జీవో జారీ చేశారు. అయితే, ఈ జీవోను జులై 27న హైకోర్టు కొట్టేసింది. ఆర్టికల్ 14, 15ను ప్రభుత్వ జీవో ఉల్లంఘిస్తోందని అభిప్రాయపడింది. ప్రతి ప్రభుత్వ విభాగంలో కారుణ్య నియామకాలు ఆశిస్తున్న వారు ఎందరో ఉంటారని ఈ సందర్భంగా హైకోర్టు అభిప్రాయపడింది.

## చతుర్విధ ఫల పురుషార్థాలు

తిరుమల : చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ మోక్షప్రాప్తి పొందమని చెప్పింది. విజయం సాధించడానికి పట్టుదల అవసరమే కాని అది మొండిపట్టుదల కాకూడదు. సాహసం అవసరమే కాని దుస్సాహసం కారాదు. ఆలోచన అవసరమే, దురాలోచనగా మారకూడదు. అవసరమైన చోట అణకువ, వినయం, విధేయత, మౌనం కూడా ఆయుధాలుగా మారాల్సి వస్తుంది. మూర్ఖుల సభలో ఒకేఒక పండితుడు న్నప్పుడు, అతడు మౌనంగా ఉండటమే సమంజసం. ఒకవేళ ఏదైనా మాట్లాడినా, మూర్ఖులు లెక్కచేయక పోగా అవమానిస్తారు, అవహేళన చేస్తారు. వర్షరుతువులో చెరువుల దగ్గర కప్పల బెకబెకలే బాగా వినిపిస్తాయి. అటువంటి సమయంలో కోకిల తన పంచమస్వరం వినిపించక మౌనంగానే ఉంటుంది. ఆ ధ్వని కాలుష్యంలో తన స్వరం వినిపించకపోవడమే మంచిదనుకుని మిన్నకుంటుంది. అంతమాత్రంచేత అది ఓడినట్లు కాదుగదా! 'అనువుగాని చోట అధికులమనరాదు' అన్న వేమన పలుకులు అక్షరసత్యాలు.



ఆధ్యాత్మికం

# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్






**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 14:** ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా జిం1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్--రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం జిం1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చోటు సంపాదించిన ప్రజా సేవకుడు

## ● మధిర గడ్డ నుండి ఎమ్మెల్సీ రేసులో "సేవయే ధ్యేయంగా ● రాజకీయాల్లోకి డా.కోటా రాంబాబు

**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల హోరా మొదలైన నేపథ్యంలో మధిర నియోజకవర్గం నుండి డా. కోటా రాంబాబు పేరు రాజకీయ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. డా. కోటా రాంబాబు పేరు వినగానే మధిర ప్రజలకు గుర్తొచ్చేది "ఎప్పుడు ఎక్కడ అవసరమైనా అందుబాటులో ఉండే నాయకుడు" అనే పేరు. గత దశాబ్ద కాలంగా పార్టీకి నిస్వార్థంగా సేవ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సేవయే అసలైన రాజకీయం విద్యార్థుల చదువులకు, నిరుపేద కుటుంబాల వైద్యానికి, వృద్ధుల సంక్షేమానికి తన వంతు సహాయం అందించడం డా. రాంబాబుకు అలవాటు. లాక్‌డౌన్ సమయంలో అనేక కుటుంబాలకు నిత్యావసరాలు అందించి, ఆపదలో ఆదుకున్నారు. అందుకే ఆయనను ప్రజలు ప్రజా సేవకుడు అని పిలుచుకుంటారు. మంత్రి పొంగిలేటి నాయకత్వంలో రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వాన్ని బలంగా విశ్వసించే నాయకుల్లో డా. రాంబాబు ఒకరు. మంత్రి సూచనలతో ప్రభుత్వ పథకాలను గడపగడపకు చేర్చడంలో, పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగ యువత ఆకాంక్షలు ఆయనకు బాగా తెలుసు. విద్యావేత్తగా, సమాజంపై అవగాహన ఉన్న వ్యక్తిగా శాసనమండలిలో పట్టభద్రుల గొంతుగా వినిపించగలరనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో ఉంది. ఎమ్మెల్సీ రేసులో హాట్ ఫేవరెట్ వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, సామాజిక సమీకరణాలు, యువతకు ప్రాధాన్యత అనే కోణంలో డా. కోటా రాంబాబు పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్టు సమాచారం. ప్రజలతో నేరుగా కలిసే గుణం, సేవా తత్పరత, పార్టీ పట్ల నిబద్ధత కారణంగా ఆయనకు పట్టభద్రుల నుండి మంచి స్పందన వస్తుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. "ప్రజల కోసం పనిచేసే అవకాశం వస్తే, పూర్తి బాధ్యతతో సేవ చేస్తాను" అని డా. కోటా రాంబాబు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు సన్నిహితులు చెబుతున్నారు. అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సి వేచి చూడాల్సిందే.



# చేయూత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోండి

## కందుకూరు ఎంపీడీవో సరిత



**కందుకూరు ఆగస్టు 14 (ది డ్రైమ్ న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ విధానానికి అర్హులైన లబ్ధిదారులు చేయూత పెన్షన్ కు దరఖాస్తు చేసుకోవాలని కందుకూరు మండల ఎంపిడిఓ సరిత, ఒక ప్రకటనలో తెలిపారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్, బాధితులు పెన్షన్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆగస్టు 31వ తేదీ దరఖాస్తులకు చివరి తేదీ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు ఫారాలు అందించాలన్నారు. (1)వితంతువు పెన్షన్ కు భర్త మరణించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి. (2)ఒంటరి మహిళల పెన్షన్ కు విడాకుల పత్రాలు లేదా వేరు ఉంటున్న ధ్రువపత్రాలతో సమర్పించాలి (3)దివ్యాంగుల పింఛన్ కు 40, శాతం ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. (4)కల్లుగీత కార్మికులకు సహకార సంఘం సభ్యత్వంతో పాటు సంబంధిత ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలి. (5)డయాలసిస్ రోగులకు వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ చికిత్స పొందుతున్న వారు సంబంధిత ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.

# కట్నం రక్కసికి వివాహిత బలి.....!



**ఇల్లంతకుంట, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఆరేపల్లిలో ఓ వివాహిత ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. గ్రామానికి చెందిన మరిజ సంకీర్తన(27), బెజ్జంకికి చెందిన సోమని రమేష్ ను ఐదేండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకోగా రమేష్ కరీంనగర్ లో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. కాగా భర్త రమేష్, అత్త లచ్చవ్వ, మామ నరసయ్య, మరుదులు శివ, ప్రవీణ్ ల వరకట్న వేధింపులు తాళలేక సంకీర్తన గురువారం రాత్రి ఉరివేసుకుని మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా స్థానిక తహసీల్దార్ సురేష్ మృతదేహానికి పంచనామా నిర్వహించారని, కేసును సిరిసిల్ల డిఎస్పి కె.నాగేంద్ర చారి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత... నిందితుడిపై కేసు నమోదు

**ఇల్లంతకుంట, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరు బిక్కవాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. పోత్తూరుకు చెందిన సందని శ్రీనివాస్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా రాత్రి ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని నిందితుడిపై అదనపు ఎస్పైజి.లక్పతి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను పరిశీలించిన కార్పొరేటర్ కాల్వ మల్లేశం



**తిమ్మాపూర్, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ దుర్గమ్మ గడ్డలో గల వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, స్థానిక కార్పొరేటర్ కాల్వ మల్లేశం శుక్రవారం పరిశీలించారు. కార్పొరేటర్ కాల్వ మల్లేశం మాట్లాడుతూ.... కేంద్రాల్లోని 20 షెడ్లను పరిశీలించగా షెడ్డుకు 20మంది నివసిస్తూ 30,35 విద్యుత్ దీపాలు, పెయింట్ మెషిన్లు కూలర్లు, ఫ్యాన్ల మూలంగా డివిజన్ లో విద్యుత్ ఓల్టేజీ సమస్యలు వస్తున్నట్లు గుర్తించామన్నారు. రోజుకు 2ట్రాక్టర్ ల చెత్త, బాత్రూంలకు డ్రైనేజీ లింకు లేక రహదారిపైకి నీరుచేరి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం విస్మయానికి గురిచేసిందన్నారు.ఎలాంటి పర్మిషన్‌డటాక్స్ లేకుండా విక్రయాల తయారీలో వాడే రసాయనాలు, బహిరంగ మలముత్ర విసర్జనతో అనారోగ్య పాలవుతూ ఇబ్బందులకు గురవుతున్నామన్న డివిజన్ ప్రజల ఫిర్యాదుతో కేంద్రాలను పరిశీలించినట్లు కాల్వ మల్లేశం తెలిపారు. బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సల్ల మహేందర్, యూత్ అధ్యక్షుడు గట్టెపల్లె దీపక్, దాసం కమలాకర్, సిల్ల పరశు రాములు, లంక రవి, ముత్తమల్ల నిఖిల్, సిరిసిల్ల శ్రీనివాస్, ఎడ్ల రాజు, తోర్తి ప్రశాంత్, మనోహర్, కార్పొరేషన్ సిబ్బంది కాల్వ మల్లేశంతో పరిశీలనలో పాల్గొనారు.

# చర్లపల్లి హెచ్‌పీసీఎల్‌లో భద్రతా మాక్‌డ్రిల్



**మేడ్చల్, ఆగష్టు 14(ది క్రైమ్ న్యూస్):** చర్లపల్లిలోని హెచ్‌పీసీఎల్ సంస్థలో శుక్రవారం ఉదయం భద్రతా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు, అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాన్ని సమీక్షించారు. కీలకమైన సంస్థల రక్షణ విషయంలో అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండేందుకు మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, లోపాలను గుర్తించి సరిదిద్దుకోవడం మాక్‌డ్రిల్ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. సంస్థ భద్రతను పటిష్టం చేసేందుకు క్రమం తప్పకుండా ఇలాంటి తనిఖీలు, మాక్‌డ్రిల్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

# బొమ్మపల్లిలో ఘనంగా మహిళా గ్రామ కమిటీ ఎన్నిక





**కరీంనగర్ టౌన్, ఆగస్టు14(ది క్రైమ్ న్యూస్):** బొమ్మపల్లి గ్రామంలో మహిళా గ్రామ కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ రూరల్ మండల ఇన్‌చార్జ్ దండు వరలక్ష్మీ మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన మహిళా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్షురాలు లింగంపల్లి సోనీ,ప్రధాన కార్యదర్శి కాశ్పాక స్వప్న, ఉపాధ్యక్షురాలు గసికంటి అంజలి, ఉపాధ్యక్షురాలు కుమ్మరి పద్మ,కమిటీ సభ్యులు రాజేశ్వరి, గంగవ్వ, జ్యోతి, మణెమ్మఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకురాలు గడ్డం కొమురక్క, దండు అంజయ్య మాదిగలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీ సభ్యులు గ్రామంలో మహిళల సమస్యల పరిష్కారానికి, వారి అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

## పదోన్నతి పొందిన ఏఆర్ ఎస్ఐలకు అభినందనలు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. శుక్రవారం రామగుండంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన టీ.మోహన్, ఎస్.సత్తయ్యలు పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి అనేది మరింత బాధ్యతతో కూడిన అవకాశమని, విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా విధులు నిర్వహించాలని తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, రమేష్, ఆర్ఐలు దామోదర్, రమేష్, ఆర్ఎస్ఐ పోచలింగం, సీసీ హరీష్ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన కౌన్సిలర్ రంగా రూప శ్రీనివాస్



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర మున్సిపాలిటీ 21వ డివిజన్ కౌన్సిలర్ రంగా రూప -శ్రీనివాస్ దృష్టికి మిషన్ భగీరథ ప్రధాన పైప్లైన్ పగిలిపోవడంతో పలువురు కాలనీకు మంచినీటి సరఫరా నిలిచిపోయిన విషయం తీసుకురాగానే, వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి, సంఘటనా స్థలానికి చేరుకుని శుక్రవారం నాడు పైప్లైన్ మరమ్మతు పనులను స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అత్యవసరంగా మరమ్మతులు చేపట్టించి, మంచినీటి సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. 21వ డివిజన్‌లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ అధ్యక్షులు కోట నాగరాజు వార్డు కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హర్ష కేతన్ ఫౌండేషన్‌కు ప్లాస్టిక్ పప్పు డబ్బాలు అందజేసిన: ఫోటోగ్రాఫర్ నాగుల్ మీరా



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర పట్టణంలో బంజారా కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న హర్ష కేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ ఏర్పాటు నూతన కార్యాలయం నుకు సంఘ సేవ చేయాలని అనే దృఢ సంకల్పంతో తానే అన్నిఐ నిరుపేదలకు అనాథలకు తన వంతుగా నిత్యం అన్నదాన కార్యక్రమం చేపట్టాలని సేవ చేయాలను కుంటున్నా ప్రజా సేవకుడు హర్ష కేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరపాటి సురేష్ చమారు కు శుక్రవారం నాడు స్టార్ డిజిటల్ డిజిటల్ ఫోటో ఆడియో వీడియో ఫోటోగ్రాఫర్ ఎస్.కె మీరా వారి బృందం వేల్పుల కిరణ్ కుమారు దూదేకుల బాలకృష్ణ వారు నిత్యం అన్నదాన కార్యక్రమానికి పప్పు కారం ప్లాస్టిక్ డబ్బాలు అందజేశారు గాను సురేష్ చమారుకి కార్యాలయంలో అందజేసినారు,మానవసేవే మాధవసేవ గా ప్రతి ఒక్కరూ నా యొక్క సేవ కార్యక్రమాలకు మీ వంతుగా చేయూత నివ్వాలని మీరా కు సురేష్ చమారు హృదయపూర్వక కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# మైసమ్మ గుడి..పార్కు స్థలానికే ఎసరు..!

● తిరుమల మేడోస్ లేఅవుట్‌లో స్థల వివాదం.. ● స్థలం ఎవరి పేరుపై ఉంది..? ● లేఅవుట్‌లో దాని కేటాయింపు ఏమిటి..? ● విక్రయం ఎలా జరిగింది..? ● రిజిస్ట్రేషన్ జరిగిందా..?● కొనుగోలుదారులు ఎవరు..? ● విక్రయ లావాదేవీలపై కాలనీవాసుల ఆందోళన ● అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కాలనీవాసుల కోరుతున్నారు.






**బోడుప్పల్, ఆగస్టు14 (ది క్రైమ్ న్యూస్):** తిరుమల మేడోస్,సాయికృష్ణ లేఅవుట్ పరిధిలో గుడి,పార్కు కోసం కేటాయించిన స్థలాలపై విక్రయ లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఏళ్లుగా స్థానికులు పూజలు నిర్వహిస్తున్న మైసమ్మ గుడి స్థలంతో పాటు పార్కు కోసం కేటాయించిన భూమిని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకునే ప్రయత్నం జరుగుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీవాసుల ఫిర్యాదుతో అధికారులు స్పందించి స్థలం విక్రయించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.అయితే కొనుగోలు చేసిన వారు కూడా అదే కాలనీకి చెందినవారేనని స్థానికులు చెబుతుండటంతో.. విక్రేతలపై చర్యలు తీసుకున్నప్పుడు కొనుగోలుదారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ ఎందుకు జరగడం లేదని ప్రశ్నిస్తున్నారు. లేఅవుట్‌లో గుడి,పార్కు కోసం కేటాయింపు కాలనీ లేఅవుట్ పత్రాల్లో గుడి, పార్కు కోసం స్థలాలు కేటాయించినట్లు కాలనీవాసులు చెబుతున్నారు.ఏళ్లుగా స్థానికులు మైసమ్మ గుడిలో పూజలు నిర్వహిస్తున్నారని,అలాంటి స్థలంపై వ్యక్తిగత క్రయవిక్రయాలు ఎలా జరిగాయో తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థలం ఎవరి పేరుపై ఉంది..? లేఅవుట్‌లో దాని కేటాయింపు ఏమిటి..? విక్రయం ఎలా జరిగింది..? రిజిస్ట్రేషన్ జరిగిందా? కొనుగోలుదారులు ఎవరు..? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరుతున్నారు. 300 గజాలతో మొదలైందా...1,000 గజాల వ్యవహారమా..? సుమారు 300 గజాల స్థలం విక్రయ వ్యవహారం బయటకు రావడంతో వివాదం మరింత ముదిరింది. ఈ వ్యవహారాన్ని పెద్దల సమక్షంలో రద్దు చేసుకుంటామని చెప్పినట్లు సమాచారం. అయితే మరో సుమారు 700 గజాల స్థలాన్ని బంధువుల పేర్లపైకి మార్చుకున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తం వ్యవహారం సుమారు1,000 గజాలకు సంబంధించినదా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది. అమ్మిన వారిపై కేసు.. కొనుగోలుదారులపై చర్యలెక్కడ..? విక్రయించిన వారిపై కేసు నమోదు చేసినట్లు చెబుతున్నప్పటికీ, కొనుగోలుదారుల పాత్రపై కూడా విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. విక్రయ లావాదేవీలో ఇరువర్గాల పాత్రను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు అదే కాలనీకి చెందినవారైతే.. అక్కడి గుడి, పార్కు స్థలాల గురించి వారికి తెలియదా..?తెలిసే కొనుగోలు చేశారా..? అనే అంశాలను పత్రాలు,సాక్ష్యాలు, లావాదేవీల ఆధారంగా నిర్ధారించాలని కోరుతున్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా..? కొనుగోలుదారులపై చర్యలు తీసుకోకుండా వదిలేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.వ్యవహారంలో ఎవరైనా రాజకీయంగా జోక్యం చేసుకున్నారా..? చర్యలు ఎందుకు ఒక దశలో నిలిచిపోయాయి..? అనే అంశాలపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని కాలనీవాసులు కోరుతున్నారు. "ఎంతటి వారినైనా వదిలిపెట్టొద్దు" ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ స్పందిస్తూ.. గుడి స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటని అన్నారు. "దేవుడి భూమినే కబ్జా చేస్తున్నారంటే ప్రజల స్థలాలకు రక్షణ లేకుండా పోతుంది. గుడి,పార్కు స్థలాన్ని విక్రయించిన వారితో పాటు కొనుగోలు చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి"అని డిమాండ్ చేశారు. ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ మైసమ్మ గుడి,పార్కు స్థలాన్ని పరిరక్షించడంతో పాటు ఈ వ్యవహారం వెనుక ఉన్న పూర్తి వివరాలను వెలుగులోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేఅవుట్ రికార్డులు, స్థల కేటాయింపులు, విక్రయ--కొనుగోలు పత్రాలు,రిజిస్ట్రేషన్ వివరాలు,డబ్బు లావాదేవీలు,మధ్యవర్తుల పాత్ర తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. "గుడి,పార్కు స్థలాన్ని కాపాడుకునే వరకు వెనక్కి తగ్గేది లేదు. ప్రజల సామూహిక అవసరాలకు కేటాయించిన స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రయత్నాలను అడ్డుకుంటాం"అని కాలనీవాసులు స్పష్టం చేశారు.



# స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ బిక్ష కాదు విద్యార్థుల హక్కు

**- జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న జూనియర్ కళాశాలలో లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి - విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం. ప్రవీణ్**







ఖమ్మం ప్రతి నిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 14: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త కలెక్టరేట్ ల ముట్టడి సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ను వేలాది మంది విద్యార్థులతో ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్లకు పైగా స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ లు వచ్చే వాటికి బడ్జెట్ ను కేటాయిస్తున్నారు కానీ విద్యారంగం పైన సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని కనీసం విద్యారంగానికి మంత్రి కూడా లేనటువంటి దుస్థితి తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని విద్యారంగానికి సంబంధించిన సమస్యలు ఏమైనా చెప్పుకోవాలన్న విద్యార్థి నాయకులను విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కలిసేటువంటి పరిస్థితి కూడా లేదని వేల కోట్లు బకాయిలు పేరుకుపోవడం వలన ఇవాళ విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తక్షణమే వాటిని విడుదల చేయాలని, అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠాలు చెప్పే దానికి అన్ని సబ్జెక్టులకు లెక్చరర్స్ లేనటువంటి దుస్థితి కొనసాగుతుందని, తక్షణమే ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని మాటలతో కోటలు కట్టారు గాని ఎక్కడ ఆచరణలో అమలు చేస్తున్నటువంటి పరిస్థితి లేదని తక్షణమే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అన్నారు. అంతేకాకుండా ఖమ్మం నగర కేంద్రంలో ఉన్నటువంటి బీపీఈడి కళాశాల విద్యార్థినులకు హాస్టల్ వసతి లేకపోవడం వలన ఉదయం ఐదు గంటలకు గ్రౌండ్ చేయాల్సినటువంటి విద్యార్థినిలు మూడు కిలోమీటర్ల మేర నడిచి రావాల్సి వస్తుందని కళాశాలకు అనుబంధంగా బాలికల హాస్టలు ను ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టల్ గా చెప్పుకునే హాస్టల్ల లో సంక్షేమమే కరువైందని మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి విద్యారంగ సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయకపోతే జిల్లాలో మంత్రులను సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాత్విక, జిల్లా ఉపాధ్యక్షులు దొంతబోయిన వెంకటేష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు రెడ్డి పోగుల త్రినాథ్, జిల్లా కమిటీ సభ్యులు భాను శ్రీకర్, ఎస్ఆర్ఎన్ బిజిఎన్ఆర్ కళాశాల కార్యదర్శి శ్యామ్, నాయకులు లోకేష్, భరత్, గోపీచంద్, సత్యారాం, సంజు, రాగిణి, పూజిత, త్రివేణి, సింధు, భువన కీర్తి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల జారీతో పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి, మక్తపల్లి, రామహనుమాన్ నగర్ గ్రామాల్లో నూతన రేషన్ దుకాణాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. నేటినుండి రాష్ట్రవాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో, డిజిటల్ సేవల వల్ల రేషన్ దారులకు మరింత మేలు చేకూరి, సరకుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు,ఆహార భద్రతకు ప్రభుత్వం విధానంలో మార్పులు తీసుకొచ్చిందని ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీలో పారదర్శకత పాటించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డీలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, నాయకులు మామిడి అనిల్ కుమార్, గంకిడి లక్ష్మారెడ్డి, అసోద శ్రీనివాస్, బుధారపు శ్రీనివాస్, కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, పొట్ట శ్రీనివాస్,తాళ్లపల్లి కిరణ్, పెంట నోద్ కుమార్, రెడ్డిగాని రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, పోతుగంటి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి

**కన్న తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలి**

**కందుకూరు సీఐ హెచ్ వెంకటేశ్వర్లు**





**మహేశ్వరం ఆగస్టు 14, (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కందుకూరు ఎస్ హెచ్ ఓ, హెచ్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి నేదునూరు మోడల్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా విద్యా జ్యోతి స్కీం ద్వారా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో ఆన్లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా మేలగాలన్నారు. ఫ్రాడ్ కాల్స్ ఆన్లైన్ గేమ్స్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ తో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పోలీసుల సహాయం కోసం 112 నెంబర్ను డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ, కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ బి సైదా, జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య ఫార్మా కళాశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు



**తిమ్మాపూర్, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.యు.ఉమేష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ...డిగ్రీలు సర్టిఫికెట్ల వరకే కాక విద్యార్థులకు బాధ్యతని, ఫార్మసీ రంగానికి మానవ ఆరోగ్యంతో సంబంధం ఉండడం వల్ల జ్ఞానం, నిజాయితీ, నైతిక విలువలను కలిగి ఉండాలన్నారు. కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ... కళాశాల ధృవపత్రాలతో ఉద్యోగం, వృత్తి నిపుణులు, బాధ్యతగల పౌరులుగా, పరిశోధన ఆవిష్కరణ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు. డైరెక్టర్ కే.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కృషి ,పట్టుదలకు ప్రతిఫలం గ్రాడ్యుయేషన్ అని, మీవిజయంలో కీలకపాత్ర పోషించిన తల్లిదండ్రులు, అధ్యాపకుల పట్ల కృతజ్ఞత చూపించాలని సూచించారు.విద్యాసంస్థల సెక్రెటరీ సాయి చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, కమ్యునికేషన్, ఒరాకిల్ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే, డ్రగ్ డిస్కవరీ,క్లీనికల్ రీసెర్చ్,ఫార్మాకో విజిలెన్స్, రెగ్యులేటరీ అఫైర్స్, ఇండస్ట్రీ రంగాలతో భవిష్యత్తు ఉంటుందని సూచించారు. కళాశాలల ప్రిన్సిపాల్లు డా.జి.వెంకటేశ్వర్లు, డా.ప్రసాద్ రాజు, డా.స్వర్ణలత, అడ్మినిస్ట్రేషన్ అధికారి రామారావు, మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు వేడుకలో పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా పుట్ట లక్ష్మణ్ ఎన్నిక



**బోడుప్పల్,ఆగస్టు14 (ది క్రైమ్ న్యూస్):** ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా తెలంగాణకు చెందిన విద్యార్థి నాయకుడు పుట్ట లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకల అనంతరం నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయనను జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడకు చెందిన పుట్ట లక్ష్మణ్ విద్యార్థుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలోనే ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పనిచేశారు. తొలుత ఘట్కేసర్ మండల అధ్యక్షుడిగా, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, జిల్లాల పునర్విభజన తర్వాత మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2022లో కొత్తగూడెంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2026 ఫిబ్రవరి 18 నుంచి 20 వరకు నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజాగా ఆగస్టు 12-13 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో జరిగిన 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా జాతీయ కౌన్సిల్ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. "ఉమ్మడి విద్యారంగ పరిరక్షణే ధ్యేయం" జాతీయ ఉపాధ్యక్షుడిగా తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, కాషాయీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. విద్యార్థులపై వేధింపులు, ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఎప్పటికీ ముందువరుసలో ఉంటుందని పేర్కొన్నారు. పుట్ట లక్ష్మణ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంపై తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగాఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## బోడుప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ





**బోడుప్పల్, ఆగస్టు14 (ది క్రైమ్ న్యూస్):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా,మంద సంజీవరెడ్డి చొరవతో సుమారు రూ.3 లక్షల నిధులతో పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా స్టేజీపై రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సుమారు రూ.3 లక్షల నిధులు కేటాయించిన సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదిగి, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, బందారం శ్రీధర్ గౌడ్, మైసగళ్ల శ్రీకాంత్, ఉప్పరి విజయ్,సదర్ ల్యాండ్ వైస్ ప్రెసిడెంట్ వీర రాఘవన్, శివ బాల శ్రీనివాస్, మారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రవికుమార్, హెడ్‌మాస్టర్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయమైన 31 డిమాండ్‌ల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం: లేకుంటే సమ్మె

● ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు14:** సింగరేణి కార్మికుల 31 డిమాండ్ లను పరిష్కరించడంలో యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన ఆర్ ఎల్ సి చర్చల్లో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ నెల 21న చర్చలు విఫలమైతే ఫెయిల్యూర్ రిపోర్ట్ తీసుకొని, అనంతరం అన్ని కార్మిక సంఘాల సహకారంతో సమ్మెకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. మెడికల్ బోర్డును ప్రతి నెల మూడో వారంలో నిర్వహించాలని, కారుణ్య నియామకాలు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మెడికల్ అటెండెన్స్ నిబంధనలను మార్చి కార్మికులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2016 - 17 బ్యాచ్ జేఎంఈటీల ప్రమోషన్ సమస్యను పరిష్కరించి, ఖాళీల ఆధారంగా బీ గ్రేడ్ ప్రమోషన్లు కల్పిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు తెలిపారు. మారుపేర్ల సమస్య పరిష్కరించాలి. మారుపేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ కోరారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఏర్పాటు చేసిన ఏడుగురు సభ్యుల కమిటీ ద్వారా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధిత కార్మికుల ఉద్యమానికి ఏఐటీయూసీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సిన 54 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సొంత ఇంటి పథకాన్ని అమలు చేయడంతో పాటు హెచ్‌ఆర్ఏను 8 శాతానికి పెంచాలని కోరారు. కట్ చేసిన ఇంక్రిమెంట్ల సమస్యను పరిష్కరించాలని, పెండింగ్ విజిలెన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సింగరేణిలో అన్ని విభాగాలను అవుట్‌సోర్సింగ్‌కు అప్పగించకుండా సింగరేణి యాజమాన్యమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. 'ఎన్ మైనస్' విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. పెర్క్స్‌ఐటీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి పెర్క్స్‌పై విధిస్తున్న ఐటీ భారంపై సింగరేణి యాజమాన్యం స్వతంత్రంగా నిర్ణయం తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని వారు అన్నారు. 31 డిమాండ్ లలో కీలకమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలినీ. ఈ నెల 21 తర్వాత కూడా పరిష్కారం లభించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని సమ్మెకు వెళ్తాం" అని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శిలు రమణమూర్తి, జక్కుల గట్టయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చేరులో ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

● 250 మందికి పైగా యువకుల రక్తదానం ● ఉచిత వైద్య శిబిరం, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ

● భారీ సంఖ్యలో పాల్గొన్న జిఎంఆర్, జివిఆర్ యువసేన సభ్యులు ● గూడెం విష్ణువర్ధన్ రెడ్డి సేవలను స్మరించుకున్న నాయకులు



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు:** శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 37వ జయంతి వేడుకలను జిఎంఆర్, జివిఆర్ అభిమానులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. జయంతి సందర్భంగా పటాన్ చేరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి పైగా యువకులు రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. బ్లాక్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. అనంతరం అభిమానులు, సన్నిహితులు, యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతున్న క్రమంలో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న ఆసక్తి, స్నేహశీలత, సేవా భావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, పృథ్వీరాజ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ






**మేడ్చల్, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):** దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు జాతీయ పతాకం పట్ల గౌరవాన్ని చాటేందుకు నాగారంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. నాగారంలోని సెరెనిటీ మోడల్ హైస్కూల్ వద్ద ప్రారంభమైన ర్యాలీ రాంపల్లి క్రాస్‌రోడ్స్ వైపు సాగుతూ నాగారంలోని పలు వీధుల గుండా కొనసాగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు జాతీయ పతాకాలను చేతబట్టి ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి స్ఫూర్తిని బలోపేతం చేయడం, జాతీయ పతాకం పట్ల ప్రజల్లో గౌరవభావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని కోరారు. బీజేపీ నాయకుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పౌరుడు జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశం పట్ల తమ నిబద్ధతను చాటాలని అన్నారు. నాగారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ వందేమాతరం గీతం ఆలపించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది స్వాతంత్ర్య వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ప్రజలు జాతీయ గర్వం, ఐక్యతా భావంతో వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సెరెనిటీ మోడల్ హైస్కూల్‌కు చెందిన సుమారు 600 మంది విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ జంగీ రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ పతాకాలను చేతబట్టి దేశభక్తి నినాదాలతో ర్యాలీకి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సురేష్, నాగరాజు, రవీందర్ రెడ్డి, రాంపల్లి సురేష్, కౌకుంట్ల రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కలం కదిలితే వ్యవస్థ కదలాలి... అదే అసలైన జర్నలిజం!

● కంటికి కనిపించేది వార్త కాదు ● కనిపించని నిజాన్ని వెలికి తీయడమే జర్నలిస్టు అసలైన పని



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టు అంటే కేవలం ఎవరో చెప్పిన మాటలను రాసే వ్యక్తి కాదు. సమాజం పలికే ప్రతి మౌనాన్ని చదివే వ్యక్తి. ప్రజల సమస్యల్లో వార్తను వెతికే వ్యక్తి. అధికారుల ప్రకటనల వెనుక దాగిన వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చే వ్యక్తి. అదే అసలైన జర్నలిజం. ఒక విలేకరి చేతిలో పెన్ను ఉండొచ్చు... మెడలో కెమెరా ఉండొచ్చు. కానీ వాటన్నింటికంటే శక్తివంతమైన ఆయుధం పరిశీలనా దృష్టి. ఆ దృష్టి ఉన్న జర్నలిస్టుకు రోడ్డుపై పగిలిన పైపులోనూ వార్త కనిపిస్తుంది. ఆసుపత్రిలో మందుల కొరతలోనూ ప్రజా సమస్య కనిపిస్తుంది. పాఠశాలలో పాడైన గదిలోనూ ప్రభుత్వ బాధ్యత కనిపిస్తుంది. ఎండిపోయిన చెరువులో రైతు కన్నీరు కనిపిస్తుంది. మాటలు రాయడం కాదు... మాటల వెనుక మర్మాన్ని పట్టుకోవాలి! పత్రికా సమావేశంలో నాయకుడు ఏం చెప్పాడో రాయడం మాత్రమే జర్నలిజం కాదు. ఎందుకు చెప్పాడు? ఎవరి కోసం చెప్పాడు? దాని ప్రభావం ఎవరిపై పడుతుంది? ప్రజలకు దాని వల్ల ప్రయోజనం ఏమిటి? అనే ప్రశ్నలు జర్నలిస్టు మెదడులో నిరంతరం మెదలాలి. అందరికీ వినిపించిన మాటల్లో... ఎవరికీ వినిపించని వార్తను వినగలగడం జర్నలిస్టు ప్రతిభ. వార్త కోసం వెతకాల్సిన అవసరం లేదు... వార్తను చూసే చూపు ఉంటే చాలు! "కుక్కపిల్ల, సబ్బుబిళ్ల..." అన్నట్లుగా ప్రపంచంలో వార్త కానిదేదీ లేదు. ఒక రైతు పొలంలో పగిలిన సాగునీటి పైపు నుంచి గ్రామంలో కొత్తగా ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమం వరకు ప్రతి అంశంలో ప్రజా ప్రయోజనం దాగి ఉంటుంది. ఒక మహిళ సాధించిన విజయం ఒక స్ఫూర్తి కథ. ఒక యువకుడి ఆవిష్కరణ ఒక ప్రేరణ. ఒక గ్రామ సమస్య ఒక పాలనా వైఫల్యానికి అద్దం. ఒక ప్రభుత్వ పథకం అమలు తీరు ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. వార్తను సృష్టించేది సంఘటన కాదు... దాన్ని చూసే జర్నలిస్టు దృష్టి. జర్నలిస్టు 24 గంటలూ జర్నలిస్టే! రోడ్డుపై నడుస్తున్నా... బస్సులో ప్రయాణిస్తున్నా... గ్రామంలో తిరుగుతున్నా... కార్యాలయంలో ఉన్నా... చుట్టూ ఏం జరుగుతుందో గమనించాలి. ప్రతి రోజు ఒక కొత్త పాఠం. ప్రతి సంఘటన ఒక కొత్త కథ. ప్రతి సమస్య ఒక పరిశోధన. ప్రతి పరిష్కారం ఒక స్ఫూర్తి. ఈ ఆలోచనతో పనిచేసే జర్నలిస్టు వార్తలు రాయడు... చరిత్రను నమోదు చేస్తాడు. ప్రశ్నించే కలమే ప్రజాస్వామ్యానికి బలం! ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ఎంత ముఖ్యమో... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా చేయడం కూడా అంతే ముఖ్యం. జర్నలిస్టు ప్రజలకు--ప్రభుత్వానికి మధ్య వారధి. అందుకే జర్నలిజం అంటే కేవలం విమర్శలు కాదు. ప్రశ్నించాలి... కానీ పరిష్కారాన్ని కూడా చూపాలి. తప్పును ఎత్తిచూపాలి... మంచి పనిని కూడా గుర్తించాలి. అధికారాన్ని ప్రశ్నించాలి... ప్రజా ప్రయోజనాన్ని కాపాడాలి. చదివిన కొద్దీ చూపు పదునెక్కుతుంది! రాజ్యాంగం, చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, సంక్షేమ పథకాలు, స్థానిక చరిత్ర, సాహిత్యం, విజ్ఞానం... జర్నలిస్టు నిరంతరం చదవాలి. చదువు పెరిగితే ఆలోచన పెరుగుతుంది. ఆలోచన పెరిగితే ప్రశ్నలు పుడతాయి. ప్రశ్నలు పదునెక్కితే వార్తకు లోతు వస్తుంది. విశ్వసనీయతే జర్నలిస్టు అసలైన ఆస్తి! వాస్తవాలను నిర్ధారించకుండా ప్రచురించకూడదు. ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకూడదు. ఒక వార్త వెనుక ఉన్న వ్యక్తి కంటే నిజం వైపు నిలబడటం జర్నలిస్టు ధర్మం. ఒక్కసారి ప్రజల విశ్వాసం కోల్పోతే... ఎంత పెద్ద పేరు ఉన్నా ప్రయోజనం లేదు. భయానికి కాదు... నిజానికి ప్రతినిధిగా నిలవాలి! జర్నలిస్టు చేతిలోని కలం కేవలం అక్షరాలు రాయదు. ప్రశ్నిస్తుంది. హెచ్చరిస్తుంది. చైతన్యం కలిగిస్తుంది. అవసరమైతే వ్యవస్థను కదిలిస్తుంది. అందుకే జర్నలిస్టు అడుగు బాధ్యతతో ఉండాలి. వార్త నిజాయితీతో ఉండాలి. కథనం ప్రజా ప్రయోజనంతో ఉండాలి. కలం ఎవరి ఒత్తిడికీ తలవంచకూడదు. కలం అమ్ముడుపోతే వార్త చచ్చిపోతుంది... కలం నిజం కోసం నిలబడితే ప్రజాస్వామ్యం బతుకుతుంది! ఇదే జర్నలిజం సారం. ఇదే జర్నలిస్టు బాధ్యత. ఇదే సమాజం పట్ల అతని ధర్మం. "జర్నలిస్టు అంటే వార్త రాసేవాడు కాదు... వార్త వెనుక ఉన్న నిజాన్ని సమాజం ముందుంచేవాడు."

**మీ. కట్కూరి సందీప్**
**పెద్దపల్లి పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి**

## భౌరంపేట్‌లో బంగారు మైసమ్మ బోనాలకు ఘన ఏర్పాట్లు...





**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 14, భౌరంపేట్:** దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్‌లో శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తి పీఠం శ్రీ శ్రీ శ్రీ శక్యానంద గిరి స్వామి శుక్రవారం ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శక్యానంద గిరి స్వామి మాట్లాడుతూ.. శనివారం నుంచి నిర్వహించనున్న బోనాల ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమష్టిగా కలిసి వైభవంగా నిర్వహించాలని కోరారు. అమ్మవారి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పెద్దలు ఎం. సుభాష్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం. యాదిరెడ్డి, కమిటీ సభ్యులు ఈ. జంగా రెడ్డి, ఎస్. రఘువరన్‌రెడ్డి, ఎం. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశలవారిగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**ఆరు లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన**

**మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**



**మహేశ్వరం ఆగస్టు 14, (ది క్రైమ్ న్యూస్):** దశలవారీగా గ్రామపంచాయతీ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునుగపాటి నవీన్ పేర్కొన్నారు. శుక్రవారం 13వ వార్డులో ఆరు లక్షల నిధులతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీటితో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువల్ల డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య అంశం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. స్వచ్ఛ గ్రామం ఆరోగ్య గ్రామం అనే లక్ష్యంతో కలిసికట్టుగా అందరం కలిసి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజాత ఉపసర్పంచ్ జోరల రమేష్, మాజీ సర్పంచ్ స్వర్ణ కంటి ఆనందం సీనియర్ నాయకులు కర్రోల చంద్రయ్య వార్డు మెంబర్లు ఆకుల వీరబాబు. ఆజం రేవెల్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సహకార సంఘాలు వెన్నుదన్నుగా నిలవాలి

**ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**ఇల్లంతకుంట, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డితో పాటు పాలకవర్గంచే ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రైతులకు వెన్నుదన్నుగా నిలిచి సకాలంలో రుణాలు, ఎరువులు, విత్తనాలు అందేలా చూడటమే పాలకవర్గాల ప్రధాన బాధ్యతన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుల ప్రయోజనాల కోసం పనిచేసినప్పుడే సంఘాల లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతన చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ..... రైతులకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతూ రైతుల నమ్మకాన్ని వమ్ము చేయనని స్పష్టం చేశారు. చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి, ప్రభుత్వానికి వెంకటరమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ యాస తిరుపతి, డైరెక్టర్లు సొల్లు కవిత, ఉప్పుల సంజీవరెడ్డి, సింగిరెడ్డి లక్ష్మి, కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, కోనేటి నర్సయ్య, ముక్కిస ఎల్లారెడ్డి, గుండా వెంకటేశం, ఎలుక అనిల్ కుమార్, ఏలేటి మాధవరెడ్డి, జాప బాల్ రెడ్డి, ఒగ్గు రమేశ్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, స్థానిక సర్పంచ్ మామిడి రాజు, వివిధ మండలాల చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాలక్ష్మీ ఆలయంలో భక్తుల పూజలు



**రామగిరి, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):-** శ్రావణ మాసంలో వచ్చే తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల పుష్పాలతో నయన మనోహరంగా అమ్మవారిని అలంకరించారు. ఆలయ ఆవరణలో మహిళా భక్తులు అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. మహాలక్ష్మీ ఆలయంతో పాటు పట్టణం లోని పలు శైవ, వైష్ణవ ఆలయాల్లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఐజీగా నమ్మించి.. రూ.23.91 లక్షలు కొట్టేశారు

● నకిలీ పోలీస్ గుర్తింపు కార్డులు, మార్ఫింగ్ ఫొటోలతో మోసాలు ● భార్యాభర్తల అరెస్ట్.. వాకీటాకీ, నకిలీ పత్రాలు స్వాధీనం






**మేడ్చల్, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):** పోలీస్ అధికారులమంటూ నకిలీ గుర్తింపు కార్డులు, మార్ఫింగ్ ఫొటోలు, వాకీటాకీ, నకిలీ పత్రాలు చూపించి ప్రజలను నమ్మించి ఆర్థిక మోసాలకు పాల్పడిన భార్యాభర్తలను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. నిఘా విభాగంలో డీఐజీగా పనిచేస్తున్నానని చెప్పుకుంటూ బాధితులను నమ్మించిన భర్తకు భార్య కూడా సహకరించి మోసాలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కీసర పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 822/2026, 823/2026 కేసుల దర్యాప్తులో ఇప్పటివరకు రూ.23,91,193 మేర మోసం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు అలగోపు శ్రీధర్ అలియాస్ శ్రీధర్‌గౌడ్ (ఏ1), అలగోపు నందిని అలియాస్ నసీమా (ఏ2) భార్యాభర్తలు. ఏ1 శ్రీధర్ తనను నిఘా విభాగంలో పనిచేస్తున్న డీఐజీ స్థాయి ఉన్నత పోలీస్ అధికారిగా పరిచయం చేసుకునేవాడు. అధికారిక విధుల గోప్యత కారణంగా తన అసలు గుర్తింపును బయటకు వెల్లడించలేనని చెప్పి బాధితులను నమ్మించేవాడు. తన వద్ద ఉన్న వాకీటాకీ, నకిలీ పోలీస్ గుర్తింపు కార్డులు, పోలీస్ యూనిఫాంలో ఉన్నట్లు చూపించే మార్ఫింగ్ ఫొటోలు, ఉన్నత పోలీస్ అధికారులు, ప్రముఖులతో ఉన్నట్లు రూపొందించిన మార్ఫింగ్ ఫొటోలు చూపించేవాడు. అంతేకాకుండా నకిలీ ఐపీఎస్ నియామక పత్రాలు, ఏపీపీఏ శిక్షణ ధ్రువపత్రం, ప్రశంసా పత్రాలు, ఇతర నకిలీ పత్రాలను చూపిస్తూ తాను నిజమైన పోలీస్ అధికారిననే నమ్మకం కలిగించేవాడు. ఏ2 నందిని మాత్రం తాను పోలీస్ అధికారినని చెప్పుకోకుండా తన భర్త పోలీస్ శాఖలో ఉన్నతస్థాయి అధికారిగా పనిచేస్తున్నాడని, ఉన్నత పోలీస్ అధికారులతో పరిచయాలు ఉన్నాయని, తమకు స్థిరాస్తులు, ఆర్థిక వనరులు ఉన్నాయని పరిసర ప్రాంతంలోని వ్యక్తులు, బాధితులకు చెప్పేది. ఈ విధంగా భర్త చేసిన తప్పుడు ప్రాతినిధ్యాలకు మద్దతు ఇస్తూ బాధితుల నమ్మకాన్ని సంపాదించడంలో సహకరించింది. క్రైం నంబర్ 822/2026 కేసులో 2020లో ఏ1 శ్రీధర్‌కు ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను ఎస్‌బీఐ మేనేజర్‌గా పనిచేస్తున్నానని, అద్దెకు ఉంటున్న ఇంటిని కొనుగోలు చేసేందుకు ఆర్థిక సహాయం అవసరమని చెప్పి అతడి నుంచి రూ.4.50 లక్షలు తీసుకున్నాడు. అనంతరం తనను డీఐజీ, నిఘా విభాగం అధికారిగా పరిచయం చేసుకుని వాకీటాకీ, నకిలీ గుర్తింపు కార్డులు, పోలీస్ అధికారులతో ఉన్నట్లు చూపించే ఫొటోలు, ఇతర నకిలీ పత్రాలు చూపించాడు. ఏ2 నందిని కూడా తన భర్తకు గణనీయమైన స్థిరాస్తులు, ఆర్థిక వనరులు ఉన్నాయని చెప్పి బాధితుడిని నమ్మించింది. అనంతరం ఏ1 మరో రూ.5,42,417 కోరడంతో బాధితుడు యూపీఐ, ఫోన్‌పే ద్వారా ఆ మొత్తాలను బదిలీ చేశాడు. ఆ తర్వాత చెల్లింపులు నిలిపివేసి డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేశాడు. డబ్బులు అడిగిన సమయంలో డమ్మీ తుపాకీ చూపించి బెదిరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో బాధితుడికి మొత్తం రూ.12,91,193 బకాయిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. క్రైం నంబర్ 823/2026 కేసులో 2026 ఏప్రిల్‌లో ఏ1, ఏ2లకు నాగారం శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన ఏ.సరిత అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఏ1 తనను డీఐజీ, నిఘా విభాగం అధికారిగా పరిచయం చేసుకుని నకిలీ గుర్తింపు పత్రాలు, మార్ఫింగ్ ఫొటోలు, ఇతర వస్తువులు చూపించి ఆమెను నమ్మించాడు. ఏ2 కూడా తన భర్త ఉన్నతస్థాయి పోలీస్ అధికారిగా పనిచేస్తున్నాడని, ఉన్నత పోలీస్ అధికారులతో పరిచయాలు ఉన్నాయని, తమకు స్థిరాస్తులు, ఆర్థిక వనరులు ఉన్నాయని చెప్పి భర్త మాటలకు మద్దతు ఇచ్చింది. దీంతో బాధితురాలు నమ్మి రూ.11 లక్షలు బదిలీ చేసింది. అనంతరం డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేయడంతోపాటు డబ్బులు అడిగిన సమయంలో డమ్మీ తుపాకీ చూపించి బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు కేసుల్లో ఏ1, ఏ2 కలిసి మొత్తం రూ.23,91,193 మోసం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల నేర చరిత్రను పరిశీలించగా శ్రీధర్ గతంలోనూ పోలీస్ అధికారిగా తప్పుడు గుర్తింపు ఉపయోగించినట్లు అతని స్వచ్ఛంద ఒప్పుకోలు, దర్యాప్తులో సేకరించిన ఆధారాల ద్వారా వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. గోదావరిఖని టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 337/2016 కేసులో తాను డీఎస్పీ, క్రైమ్ బ్రాంచ్ అధికారినని పరిచయం చేసుకుని ఆయుధంతో బెదిరించినట్లు విచారణలో వెల్లడైంది. అదేవిధంగా చిలకలగూడ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 538/2017 కేసులో ఏ1, ఏ2 కలిసి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి సుమారు రూ.5 లక్షలు తీసుకున్నట్లు, అదే పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 548/2017 కేసులో సి.వంశీకృష్ణకు డీజీపీ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ.7.50 లక్షలు తీసుకుని నకిలీ నియామక పత్రం ఇచ్చినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుల నుంచి మూడు మొబైల్ ఫోన్లు, వాకీటాకీ, నకిలీ పోలీస్ గుర్తింపు కార్డులు, పోలీస్ యూనిఫాంలో ఉన్నట్లు చూపించే మార్ఫింగ్ ఫొటోలు, ఉన్నత పోలీస్ అధికారులు, ప్రముఖులతో ఉన్నట్లు రూపొందించిన మార్ఫింగ్ ఫొటోలు, నకిలీ ఐపీఎస్ నియామక పత్రాలు, ఏపీపీఏ శిక్షణ ధ్రువపత్రం, ప్రశంసా పత్రాలు, ఇతర నకిలీ పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పత్రాల తయారీ, డిజిటల్ ఆధారాలు, బ్యాంకు ఖాతాలు, యూపీఐ, ఫోన్‌పే లావాదేవీలు, చెక్కులు, ఇతర ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వ లేదా పోలీస్ అధికారులమంటూ పరిచయం చేసుకునే వ్యక్తుల మాటలను మాత్రమే నమ్మకుండా వారి గుర్తింపు, ఉద్యోగ వివరాలు, అధికారిక హోదాను సంబంధిత శాఖల ద్వారా ధ్రువీకరించుకోవాలని కీసర పోలీసులు ప్రజలకు సూచించారు. నకిలీ గుర్తింపు కార్డులు, మార్ఫింగ్ ఫొటోలు, వాకీటాకీలు చూపించి డబ్బులు కోరే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగం, పోలీస్ ఉద్యోగం, పెట్టుబడి లేదా అధిక వడ్డీ పేరుతో జరిగే అనుమానాస్పద లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల మాటలు నమ్మి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వవద్దని, అనుమానాస్పద కార్యకలాపాల సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసుల దర్యాప్తు జవహర్‌నగర్ ఏసీపీ ఎస్.చక్రపాణి పర్యవేక్షణలో కీసర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.అనిల్‌కుమార్, దర్యాప్తు బృందం సమర్థవంతంగా నిర్వహిస్తోంది.

# మురుగు నీటిలోనే రాకపోకలు.. పట్టించుకోని అధికారులు

● వివిధ పార్టీల నాయకులు సందర్శించినా స్పందన శూన్యం



**మేడ్చల్, ఆగస్టు 14(ది క్రైమ్ న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలోని వినాయకనగర్, హరిత ఎన్‌క్లేవ్, శ్రీ సాయినగర్ కాలనీలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ప్రధాన రహదారులు, కాలనీ రోడ్లు అనే తేడా లేకుండా డ్రైనేజీలు పొంగిపొర్లుతూ మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. వినాయకనగర్ కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి కమాన్ వద్ద నిత్యం మురుగు నీరు పొంగిపొర్లుతూ చిన్నపాటి మురుగు కుంటను తలపిస్తోంది. రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కాలనీలోకి వెళ్లే రహదారిపైనా ఇదే పరిస్థితి నెలకొంది. సాకేత్ టవర్స్ పక్కన ఉషోదయ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న వినాయకనగర్ ఫేజ్-2 నుంచి వినాయకనగర్, హరిత ఎన్‌క్లేవ్, శ్రీ సాయినగర్ కాలనీ వరకు వర్షం పడిన ప్రతిసారి రహదారిపై భారీగా మురుగు, వర్షపు నీరు నిలిచిపోతోంది. రహదారిపై గుంతలు కనిపించక వాహనదారులు, కాలినడకన వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నీరు రోజుల తరబడి నిలిచి ఉండటంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు పెరిగిపోతున్నాయి. దీంతో డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ డ్రైనేజీ సమస్యపై గతంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాలనీలను సందర్శించి సమస్యను పరిశీలించారని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీలు ఇచ్చారని స్థానికులు తెలిపారు. అయితే నాయకులు సందర్శించి వెళ్లిన తర్వాత సమస్యపై ఎలాంటి స్పందన లేకపోయిందని, ఇప్పటికీ పరిస్థితి అలాగే కొనసాగుతోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా సంబంధిత మున్సిపల్ అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఉదయం ఉద్యోగాలకు వెళ్లే వారు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో మురుగు నీటిలో నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తోందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో జారిపడి గాయపడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వర్షం పడిన ప్రతిసారి పరిస్థితి మరింత అధ్వానంగా మారుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వినాయకనగర్ కాలనీ రోడ్డు కమాన్ నుంచి అవసరమైన మేర రహదారిని ఎత్తు పెంచి మురుగు నీరు రోడ్డుపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేపట్టి, మురుగు నీరు రహదారిపైకి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో నాయకులు సందర్శించినా, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేకపోవడంతో ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని, వేలాది మంది ప్రజల ఇబ్బందులను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి




**గన్నేరువరం, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల ప్రజల సౌకర్యార్థం రావాణా శాఖ ద్వారా నూతన బస్సు సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కరీంనగర్ నుండి గన్నేరువరం–బెజ్జంకి మీదుగా హైదరాబాదుకు, కరీంనగర్ – గన్నేరువరం, కరీంనగర్ – బెజ్జంకి – రేపాక మీదుగా ఇల్లంతకుంటకు నూతన బస్సు సర్వీసులను శుక్రవారం గుండ్లపల్లి వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన బస్సులను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమైన విషయమని, హైదరాబాద్‌కు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, ఇతర ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.బస్సుల రాకతో మూడు మండలాల ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కలుగుతుందని, మూడు మార్గాల్లో బస్సులు నడిపేందుకు సహకరించిన రాష్ట్ర రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. బస్సు సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రయాణికుల ఆదరణను బట్టి భవిష్యత్తులో మరిన్ని బస్సులను అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్, ఆర్టీసీ కరీంనగర్ -1 డిపో మేనేజర్ ఐ.విజయ మాధురి, అధికారులు పడాల రవీందర్, లక్ష్మయ్య, సంపత్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బొడ్డు సునిల్,డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు మాతంగి అనిల్, జె.మన్మోహన్ రావు, సిహెచ్ శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, న్యాత జీవన్, సురేందర్ రెడ్డి, సంతోష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి భూసమస్యల పరిష్కారానికి సీఎం హామీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్, మహేంద్ర అశ్విత అపార్ట్మెంట్స్, సైప్రస్ ఫామ్ విల్లాస్‌లో ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేపట్టాలని కోరుతూ శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని భూహక్కుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నిషేధిత జాబితా (22-ఏ)లో చేర్చిన భూముల కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించారు. ఆయా సమస్యలను సానుకూలంగా పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కారానికి భరోసా ఇచ్చారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 22-ఏ జాబితాలోకి చేరిన భూముల సర్వే నంబర్లకు బై-నంబర్లు కేటాయించి, హక్కుదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోర్టు కేసులు ఉన్న భూముల విషయంలో వివాదాస్పద ప్రాంతాలను పక్కనపెట్టి, మిగిలిన భూములకు బై-నంబర్లు కేటాయించి సమస్యను పరిష్కరించే ప్రక్రియ కొనసాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. భూములు కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అదేవిధంగా గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్, మహేంద్ర అశ్విత అపార్ట్మెంట్స్, సైప్రస్ ఫామ్ విల్లాస్‌కు సంబంధించిన ఇళ్ల రిజిస్ట్రేషన్ల సమస్యను కూడా పరిష్కరించాలని ఆరెకపూడి గాంధీ ముఖ్యమంత్రిని కోరారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో ఆయా ప్రాంతాల ప్రజల్లో ఆశలు చిగురించాయి. భూహక్కుదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆరెకపూడి గాంధీ కోరారు. ముఖ్యమంత్రి హామీతో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని బాధితులు త్వరలో తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉప్పల్‌లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

**ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఎల్కతుర్తి ఆధ్వర్యంలో ఉప్పల్‌లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది**






**కమలాపూర్ ( ది క్రైమ్ న్యూస్):** హనుమకొండ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విష్ణుప్రియ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉప్పల్ శాఖ మేనేజర్ వెంకటేశ్వర్లు సంగినేని,ఎస్‌హెచ్‌జీ సీసీలు, వీఓఏలు మరియు స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించేందుకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, ఆర్థిక ప్రణాళిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సామాజిక భద్రతా పథకాలు, ముఖ్యంగా ప్రజలకు ఉపయోగపడే సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్‌పై వివరంగా తెలియజేశారు. అదేవిధంగా, సైబర్ నేరాల నివారణ, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తత, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించకుండా ఉండటం, బ్యాంకింగ్ వివరాలు మరియు ఖాతాలను ఇతరులతో పంచుకోకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు ఆర్థికంగా సాధికారత సాధించడంతో పాటు, ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్యక్రమంలో సూచించారు.

## లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి: చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**నల్గొండ ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** హాలియా మున్సిపాలిటీలో రోజువారీ పర్యవేక్షణ కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పరిశీలించారు. హాలియా మున్సిపాలిటీలోని 4వ వార్డు జంగాల కాలనీలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చైర్మన్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను ఎంత త్వరగా ప్రారంభించి, నిర్దేశిత దశల ప్రకారం పూర్తి చేస్తే అంత త్వరగా ప్రభుత్వ నిబంధనల మేరకు బిల్లులు మంజూరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు సూచించిన కొలతలు, నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అనవసరంగా అదనపు ఖర్చులు చేసి ఆర్థిక ఇబ్బందులకు గురికావద్దని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని చైర్మన్ ఆకాంక్షించారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి బలవన్మరణం....!



**మానకొండూర్, ఆగస్టు14(ది క్రైం న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వేగురుపల్లిలో ఓ వ్యక్తి విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు.గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మండల సంతోష్ రెడ్డి (47) గతకొంత కాలంగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది గురువారం మధ్యాహ్నం ఇంట్లో విషం తాగాడు. గమనించిన కుటుంబీకులు కరీంనగర్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సంతోష్ రెడ్డి మృతి చెందాడు.మృతుడి భార్య మండల లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పి.శ్రీలత తెలిపారు.

## దేశభక్తి స్ఫూర్తితో నవభారత నిర్మాణంలో భాగస్వాములవుదాం: పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** దేశభక్తి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగుతూ నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, తాజా మాజీ కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, మహిళా సోదరీమణులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు గౌరవ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన భారతావని నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా శోభిల్లుతోందన్నారు. ఎందరో వీరుల త్యాగాలు, సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచంలో అగ్రగామిగా ఎదుగుతున్న భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, అభివృద్ధి ఫలాలు అందేలా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగ నిరతికి నిదర్శనమే మన భారత స్వాతంత్ర్యమని, త్రివర్ణ పతాకం సగర్వంగా నింగికి ఎగరడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. దేశ సరిహద్దుల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్న వీర జవాన్ల త్యాగాలు, పోరాటాల వల్లే మనం సురక్షితంగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. భారతీయత అనే ఐక్యతా బంధంతో ముందుకు సాగుతూ, పోరాడి సాధించుకున్న స్వేచ్ఛను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రగతి పథంలో పయనిస్తున్న నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. “మన ప్రతి శ్వాసలో దేశభక్తి.. మన ప్రతి అడుగులో నవభారత పురోగతి” అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. శాంతి, సహనం, సౌభ్రాతృత్వాలకు ప్రతిరూపమైన భారతావని కీర్తి పతాకాన్ని ప్రపంచ యవనికపై మరింత ఎత్తుకు ఎగురవేసేందుకు ప్రతిజ్ఞ చేద్దామని గాంధీ పిలుపునిచ్చారు. మహనీయుల త్యాగాలను స్మరిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు భారతీయులందరికీ మరోసారి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# స్పోర్ట్స్

# శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దు

## శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా

శ్రీలంకలోని గాలే అంతర్జాతీయ స్టేడియం వేదికగా ఆగస్టు 15 నుంచి భారత్, శ్రీలంక జట్ల మధ్య రెండు మ్యాచ్? ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టు టెస్ట్ సిరీస్ ఆడేందుకు శ్రీలంకలో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో శ్రీలంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీమిండియాను హెచ్చరించారు. ఆతిథ్య శ్రీలంక జట్టును తేలికగా తీసుకోవద్దని.. ఈ సిరీస్ టీమిండియాకు అంత సులభంగా ఉండబోదని స్పష్టం చేశారు. భారత్, శ్రీలంక జట్లు చివరిసారిగా 2022లో బెంగళూరులో డే-నైట్ టెస్టులో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా 238 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అయితే ఆ తర్వాత ఈ రెండు జట్లు సుదీర్ఘ కాలం పాటు టెస్టుల్లో ఎదురు పడలేదు. ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పరంగా ఈ సిరీస్ అత్యంత కీలకమైనదని.. ప్రస్తుతం స్టాండింగ్స్ లో మెరుగైన స్థానంలో ఉన్న శ్రీలంక భారత్ కు గట్టి పోటీనిస్తుందని ధనంజయ డి సిల్వా ధీమా వ్యక్తం చేశారు. సాధారణంగా గాలే స్టేడియం పిచ్ స్పిన్నర్లకు విపరీతంగా సహకరిస్తుందనే పేరుంది. అయితే ఈ సారి పిచ్ పరిస్థితులు భిన్నంగా ఉంటాయని శ్రీలంక కెప్టెన్ తెలిపారు. గత కొన్ని రోజులుగా పడుతున్న




వర్షాల కారణంగా గ్రౌండ్ సిబ్బంది పూర్తి స్థాయిలో పిచ్ ను సిద్ధం చేయలేకపోయినప్పటికీ.. ఈ వికెట్ బ్యాటర్లకు బాగా సహకరిస్తుందని ఆయన వెల్లడించారు. ఇరు జట్ల బ్యాటర్లకు మంచి పరుగులు సాధించే అవకాశం ఉంటుందని డి సిల్వా అభిప్రాయపడ్డారు. గాయపడిన కుశాల్ మెండిస్ స్థానంలో సీనియర్ వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లాను జట్టులోకి తీసుకోవడంపై డి సిల్వా వివరణ ఇచ్చారు. 'గాలే స్టేడియంలో వికెట్ కీపింగ్ చేయడం చాలా సవాలుతో కూడుకున్నది. అందుకే టాలెంటెడ్ వికెట్ కీపర్ అవసరం ఏర్పడింది" అని శ్రీలంక కెప్టెన్ తెలిపారు. అలాగే ఈ మ్యాచ్ ద్వారా యువ ఆఫ్ స్పిన్నర్ కేశర నువంత టెస్టుల్లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉందని తెలిపారు.

# తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి!

భారత టెస్ట్ టీమ్ చారిత్రాత్మక మ్యాచ్‌కు సిద్ధమైంది. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా శనివారం గాలే వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంకతో అమీతుమీ తేల్చుకోనుంది. ఇది టెస్ట్‌ల్లో టీమిండియాకు 600వ మ్యాచ్ కావడం విశేషం. స్వాతంత్ర్యదినోత్సవం నాడే ఈ మ్యాచ్ ప్రారంభమవుతుండటం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. డబ్ల్యూటీసీ 2027 ఫైనల్ బెర్త్ దక్కాలంటే ఈ సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేయాలి. దాంతోనే విజయమే లక్ష్యంగా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. శ్రీలంక కండిషన్స్‌కు అలవాటు పడేందుకు 10 రోజుల ముందే అక్కడికి వెళ్లి సన్నదమైంది. వామప్ మ్యాచ్ కూడా ఆడి గెలిచింది. అయితే తొలి టెస్ట్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఇప్పటికే వర్షం కారణంగా గాలే వేదికగా టీమిండియా సన్నాహకాలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం కూడా టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు వర్షం అడ్డంకిగా మారింది. తొలి టెస్ట్ జరిగే ఐదు రోజుల పాటు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. శనివారం గాలేలో వాతావరణం మేఘావృతమై, చల్లని గాలులు వీచడంతో పాటు చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. కాబట్టి మ్యాచ్ కాస్త ఆలస్యంగా ప్రారంభం కావచ్చు. ఉష్ణోగ్రతలు 30-31ిజ మధ్య ఉండే అవకాశం ఉండగా.. గాలిలో తేమ కారణంగా ఉక్కపోతతో ఆటగాళ్లు ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. అక్యూవెదర్ రిపోర్ట్ ప్రకారం.. శనివారం ఉదయం 90 శాతం వర్షం పడే అవకాశం ఉంది. 5.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. గంటకు సుమారు 20-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. రెండో రోజైన ఆదివారంతో పాటు తర్వాతి సోమవారం, మంగళవారం, బుధవారాల్లో కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉంది. దాంతో మ్యాచ్‌కు పదే పదే అంతరాయం ఏర్పడవచ్చు. 2017లో చివరిసారిగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమిండియా.. కోహ్లీ సారథ్యంలో 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. గాలేలో చివరిసారిగా జరిగిన టెస్ట్‌లో టీమిండియా 304 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది.





# తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారింది

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా టీమిండియా ఆడే 600వ టెస్ట్ మ్యాచ్‌కు నాయకత్వం వహించడం చాలా గర్వంగా ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2027 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోవడమే తమ ముందున్న ఏకైక లక్ష్యమని చెప్పాడు. తుది జట్టు ఎంపిక తలనొప్పిగా మారిందన్నాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భాగంగా శ్రీలంక పర్యటనలో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. రేపు( శనివారం) గాలే అంతర్జాతీయ మైదానంలో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇది భారత్‌కు 600వ టెస్ట్ మ్యాచ్. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఈ మ్యాచ్ జరుగుతుండటం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సిరీస్‌కు టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో శుభ్‌మన్ గిల్ పాల్గొన్నాడు. సిరీస్ గెలిచి డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ రేసులో నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. 'కెప్టెన్సీ బాధ్యతల్లో నేను చాలా సౌకర్యంగా ఉన్నా. శ్రీలంకతో టెస్ట్ సిరీస్ గెలిచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉంచుకోవడమే మా లక్ష్యం. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కాలంటే.. కనీసం మేం ఏడు టెస్ట్‌ల్లో గెలవాల్సిన అవసరం ఉంది. ఇక్కడి నుంచి ఫ్రెష్‌గా మెదలుపెడుతాం. అంతేకాకుండా స్వాతంత్ర్య దినోత్సవం నాడే భారత్ 600వ టెస్ట్ మ్యాచ్ ఆడుతోంది. ఇలాంటి చారిత్రాత్మక పోరుకు సారథ్యం వహించడం నాకు దక్కిన గొప్ప గౌరవం. మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఆటగాళ్లకు కాస్త సమయం ఇవ్వాలి. కొందరికీ కాస్త ఎక్కువ సమయం పడుతుంది. అయినా సరే వారికి అండగా ఉంటాం. మూడో స్థానంలో సాయి సుదర్శన్ మెరుగ్గా రాణించాడు. కానీ అతను గాయం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. బీసీసీఐ సీఓఈ, టీమ్ మేనేజ్‌మెంట్ మధ్య ఎలాంటి గ్యాప్ లేదు. మేం కోరుకున్నంత వేగంగా సాయి సుదర్శన్ కోలుకోలేకపోయాడు. అయితే మా జట్టులోని 15 మంది ఆటగాళ్లపై మాకు నమ్మకం ఉంది. తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదు. పేసర్ల ఎంపిక తలనొప్పిగా మారింది. గుర్నూర్ బ్రార్ పాత బంతితోనూ అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. బౌన్స్‌ను కూడా రాబడతాడు. అయితే ప్రసిధ్ కృష్ణ వామప్ మ్యాచ్‌లో కూడా సత్తా చాటాడు. సిరాజ్‌తో పాటు రెండో పేసర్ ఎవరా? అనేది తేల్చుకోలేకపోతున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తుది జట్టును ఎంపిక చేస్తాం.'అని శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు.



# సర్ఫరాజ్ స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగలడు

## టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతలపై మేనేజ్‌మెంట్ స్పష్టతనిస్తే ఉప ఖండపు రారాజుగా ఎదుగుతాడని తెలిపాడు. సర్ఫరాజ్ ఖాన్ స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడగలడని అభిప్రాయపడ్డాడు. శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శనివారం(ఆగస్ట్ 15) నుంచి గాలే ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా తొలి టెస్ట్ మొదలవ్వనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ఫైనల్ బెర్త్‌పై ఆశలు సజీవంగా ఉండాలంటే.. ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. అయితే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో జట్టుకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన అశ్విన్.. సర్ఫరాజ్ ఖాన్‌కు తన బాధ్యతల గురించి క్లారిటీ ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. 'సాయి సుదర్శన్ గాయంతో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి వచ్చాడు. సర్ఫరాజ్‌కు జట్టులో తన పాత్రపై క్లారిటీ ఇవ్వాలి. కొన్ని కండిషన్స్‌లో అతని సామర్థ్యంపై సందేహం ఉంటే ఆ విషయాన్ని అతనికి చెప్పాలి. ఉపఖండం కండిషన్స్‌లోనే నువ్వు రాణించగలవు, అప్పుడే నీకు అవకాశం ఇస్తామని చెప్పాలి. అప్పుడు సర్ఫరాజ్ ఖాన్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోడు. మంచి స్పిన్‌ను ఎలా ఎదుర్కోవాలో మరింత ఫోకస్ పెడుతాడు. ఉంపఖండపు పరిస్థితుల్లో రారాజుగా మారుతాడు. తన కెరీర్‌ను నిర్మించుకుంటాడు. స్పిన్ కాకుండా ఇతర కండీషన్స్‌లో అతను రాణించలేడని భావిస్తే.. ఆ విషయాన్ని అతనికి చెప్పాలి.'అని అశ్విన్ సూచించాడు. అయితే తుది జట్టులో సర్ఫరాజ్ ఖాన్‌కు బదులు ముందుగా ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. గాలె స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ క్రమంలోనే ధ్రువ్ జురెల్‌కు బదులు సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు. సర్ఫరాజ్ ఖాన్ స్పిన్‌ను సమర్థవంతంగా ఆడగలడని పేర్కొంటున్నారు. మరోవైపు ధ్రువ్ జురెల్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలోనే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం దక్కుతుందా? లేదా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

## రిషభ్ పంత్ విలక్షణ ప్రవర్తన..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మైదానంలో ఉంటే ఎంటర్‌టైన్‌మెంట్‌కు కొదవ ఉండదు. తన బ్యాటింగ్‌తోనే కాకుండా చేష్టలతోనూ అతడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. తాజాగా శ్రీలంక లెవెన్‌తో జరిగిన వార్మప్ మ్యాచులోనూ అదే జరిగింది. కొలంబో వేదికగా జరిగిన మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో పంత్ తన బ్యాటింగ్ శైలితోనే కాక, ఫుట్‌బాల్ నైపుణ్యాలతోనూ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో త్వరగానే పెవిలియన్ చేరిన పంత్, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తి భిన్నమైన వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టాడు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలో అత్యంత జాగ్రత్తగా ఆడాడు. ఎంతలా అంటే.. మొదటి 21 బంతుల వరకు పరుగుల ఖాతానే తెరవలేదు. ధాటిగా ఆడే పంత్ ఇలా సుదీర్ఘంగా డిఫెన్స్ ఆడటం చూసి డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం ఆశ్చర్యపోయాడు. అయితే క్రీజులో కుదురుకున్నాక పంత్ తన అసలు రూపాన్ని బయటకు తీశాడు. శ్రీలంక బౌలర్లు కేశవ నువంత, దిలుమ్ సుదీరల బౌలింగ్‌లో విరుచుకుపడుతూ మూడు భారీ సిక్సర్లతో చెలరేగిపోయాడు. పంత్ సిక్సర్ల హోరును అడ్డుకోవడానికి స్పిన్నర్ సుదీర వైడ్ లెగ్ స్టంప్ దిశగా బంతులు వేయడం ప్రారంభించాడు. అయితే ఆ బంతులను వదిలేయకుండా, పంత్ తన కాళ్లతో ఫుట్‌బాల్ ప్లేయర్‌లా బంతిని వెనక్కి తన్నుతూ విన్యాసాలు చేశాడు. పంత్ చేసిన ఈ క్రేజీ పని చూసి మైదానంలోని ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు కూడా నవ్వేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లో భారత జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించి గాలే టెస్టుకు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని మూటగట్టుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలర్లు శ్రమించినప్పటికీ, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు మెరుపులు మెరిపించారు. ఆగస్టు 15న గాలే వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య తొలి టెస్టు జరగనుంది. రెండో టెస్టు ఆగస్టు 23 నుంచి కొలంబోలోని ఎస్ఎస్‌సీ మైదానంలో జరగనుంది.

# జెమిమా రోడ్రిగ్స్‌కు గాయం..

ఇండియన్ ఉమెన్స్ క్రికెట్ టీమ్ స్టార్ బ్యాటర్ జెమిమా రోడ్రిగ్స్ ఇంజ్యూరీ కారణంగా రాబోయే రెండు బిగ్ టోర్నమెంట్లకు దూరమైంది. ఇంగ్లాండ్ లో జరిగిన 'ద హండ్రెడ్' లీగ్ లో ఆడుతున్న సమయంలో హామ్‌స్ట్రింగ్ గాయం వల్ల ఆమె రాబోయే ఉమెన్స్ ఆసియా కప్ తో పాటు ఏషియన్ గేమ్స్ నుంచి కంప్లీట్ గా రూల్ అవుట్ అయింది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (సీఓఈ) మెడికల్ టీమ్ ఆమెను పరిశీలించి, గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో రెస్ట్ అవసరమని తెలిపినట్లు బిసిసిఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది. "ఆగస్టు 3న ఇంగ్లాండ్ లో 'ద హండ్రెడ్' మ్యాచ్ ఆడుతుండగా జెమిమా కుడి తొడ కండరాల గాయానికి గురైంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో బిసిసిఐ మెడికల్ టీమ్ ఆమెకు క్లినికల్ టెస్టులు నిర్వహించింది. ఈ టెస్టుల్లో ఆమెకు హై-గ్రేడ్ టియర్ ఉన్నట్లు తేలింది" అని బోర్డు ఒక ప్రకటనలో పేర్కొంది. దాంతో యూఏఈ వేదికగా జరగబోయే ఆసియా కప్, జపాన్ లో జరగబోయే ఏషియన్ గేమ్స్ కు జెమిమా దూరమవ్వక తప్పలేదు. 25 ఏళ్ల జెమిమా స్థానంలో ప్రతీక రావల్ ను ఉమెన్స్ సెలెక్షన్ కమిటీ రీప్లేస్‌మెంట్ గా ఎంపిక చేసింది. ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 13 వరకు దుబాయ్ వేదికగా ఏసీసీ ఉమెన్స్ ఆసియా కప్ జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జపాన్ లోని ఐచి-నగోయా వేదికగా ఏషియన్ గేమ్స్ జరగనున్నాయి. కీలకమైన ఈ రెండు టోర్నీలకు ముందు స్టార్ బ్యాటర్ దూరం కావడం భారత జట్టుకు బిగ్ షాక్ అనే చెప్పాలి. జెమిమా రోడ్రిగ్స్ స్థానంలో



ప్రతీక రావల్ ఎంట్రీతో బిసిసిఐ అప్‌డేటెడ్ స్క్వాడ్ ను రిలీజ్ చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ గా, స్మృతి మంధాన వైస్ కెప్టెన్ గా టీమ్ ను లీడ్ చేయనున్నారు. జట్టులో షెఫాలీ వర్మ, భారతి ఫుల్మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), అరుంధతి రెడ్డి, ప్రేమ రావత్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, నందిని శర్మ, క్రాంతి గౌడ్, ప్రతీక రావల్ ఉన్నారు.

# మసీదుబండ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ కుడికుంట చెరువు అలుగు నుంచి ప్రభుపాద లేఅవుట్ కాలనీ వరకు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులను శాసనసభ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శుక్రవారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రభుపాద లేఅవుట్ కాలనీలో నెలకొన్న వరద నీటి కాల్వ ఔట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వరద నీటి కాల్వ ఔట్‌లెట్ సక్రమంగా లేకపోవడంతో వర్షాల సమయంలో వరద నీరు కాలనీలోకి చేరి ముంపు సమస్య తలెత్తుతోందని, దీనివల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గాంధీ పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కుడికుంట చెరువు ఔట్‌లెట్ నుంచి అధిక మొత్తంలో నీటి ప్రవాహం వస్తున్నందున దానిని పరిగణనలోకి తీసుకుని వరద నీటి కాల్వ నిర్మాణం చేపట్టాలని గాంధీ తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ వరద ముంపు సమస్య పునరావృతం కాకుండా తగిన సామర్థ్యంతో కాల్వ నిర్మాణం చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల తరపున అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని గాంధీ తెలిపారు. వరద నీటి కాల్వ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని స్పష్టం చేశారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యవంతమైన రవాణా, ప్రశాంతమైన జీవన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌తో పాటు మొత్తం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీవాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డి మార్ట్ ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మియాపూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సురక్ష కా తిరంగా' అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డి మార్ట్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది డి మార్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, యూపీఐ, క్యూఆర్ కోడ్ మోసాలు, ఫిషింగ్, నకిలీ లింకులు, ఏపీకే, కేవైసీ మోసాలు, పెట్టుబడులు, ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్టులు, నకిలీ కస్టమర్ కేర్, ఉద్యోగాలు, రుణాల పేరుతో జరిగే మోసాలు, సైబర్ వేధింపులు, సైబర్ స్టాకింగ్, సోషల్ మీడియా, వాట్సాప్ మోసాలు, గుర్తింపు దొంగతనం తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. అపరిచితులకు ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, యాప్‌లు, సందేశాలకు స్పందించకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని మియాపూర్ పోలీసులు సూచించారు.



# మధిర అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**మధిర ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 14:** మధిర పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా యూజీడీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పనులను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. యూజీడీ పనుల సందర్భంగా రహదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టి, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మధిరలో వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే చెరువు పరివాహక ప్రాంతంలో వరదలు, నీటి ప్రవాహం కారణంగా ఏర్పడే ముప్పును తగ్గించడంతో పాటు ప్రజలు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, ఇసుక, కంకర, ఇనుము తదితర సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. పనుల్లో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మధిర పట్టణంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన మౌళిక వసతులు అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.





## ఆ దేశంలో కొన్ని రకాల కాస్మెటిక్ ఉత్పత్తులతో తీవ్ర అనారోగ్యం.. వాటి అమ్మకం, వినియోగంపై నిషేధం..

ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కొన్ని రకాల మెడిసిన్స్ అమ్మకాలపై నిషేధం విధించింది. ముఖ్యంగా మైక్రోడెర్మాబ్రేషన్ వంటి కొన్ని కాస్మెటిక్ విధానాలకు ఉపయోగించే ముందులు లేదా కాస్మెటిక్ సర్జరీ తర్వాత నొప్పిని తగ్గించడానికి అమ్మే ఓవర్-ది-కౌంటర్ అనాల్జేసిక్ ఉత్పత్తులను ఉపయోగించవద్దని వినియోగదారులను హెచ్చరిస్తోంది. లేజర్ హెయిర్ రిమూవల్, టాటూయింగ్, చెవులు లేదా శరీరం మీద ఎక్కడైనా పియర్సింగ్ చేసినప్పుడు ఉపయోగిస్తున్న కొన్ని రకాల మందులపై నిషేధం విధించింది. అంతేకాదు ఫెడరల్ చట్టాన్ని ఉల్లంఘించి ఈ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసినందుకు ఆరు కంపెనీలకు, ఏజెన్సీలకు హెచ్చరిక లేఖలు జారీ చేసింది ప్రకారం ఈ ఉత్పత్తుల్లో కొన్ని లిడోకాయిన్ వంటి పదార్థాలను కలిగి ఉన్నాయని లేబుల్ చేయబడ్డాయి. ఇవి ఓవర్-ది-కౌంటర్ అంటే నొప్పి నివారణ ఉత్పత్తుల కోసం అనుమతించిన దానికంటే ఎక్కువ సాంద్రతలలో లిడోకాయిన్ వంటి పదార్థాలు ఉన్నట్లు తాము గుర్తించినట్లు చెప్పారు. డ్రగ్స్ కోసం కొత్త మార్కెటింగ్ కోడ్ "కొన్ని కాస్మెటిక్ చికిత్స చేసే సమయంలో ఈ ఉత్పత్తుల్లో క్రమరహిత హృదయ స్పందన, మూర్ఛ వంటి వ్యాధులకు కారకులుగా మారవచ్చు అని పేర్కొన్నారు. అంతేకాదు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కూడా కలుగుతున్నాయని తాము గుర్తించినట్లు.. ఈ ఉత్పత్తులు తీసుకుంటున్న వినియోగదారుడు తీసుకునే ఆహార పదార్థాలతో కూడా సంకర్షణ



చెందుతాయి, "అని పేర్కొంది. "ఈ ఉత్పత్తులు వినియోగదారులకు ఆమోదయోగ్యంకాని నష్టాలను కలిగిస్తున్నాయని.. కనుక మార్కెట్లో వీటి అమ్మకాలపై నిషేధం విధించినట్లు జిల్ ఫర్మాన్, సెంటర్‌లో కంప్లైయన్స్ ఆఫీసర్స్ డైరెక్టర్ అన్నారు. గత దశాబ్దంలో ఇలాంటి ఉత్పత్తుల గురించి వినియోగదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ, ఏజెన్సీ ఆన్‌లైన్ , రిటైల్ స్టోర్‌ల్లో అందుబాటులో ఉంచుతూ ప్రమాదకరమైన ఉత్పత్తులను అమ్మకాలు కొనసాగుతున్నట్లు చెప్పారు. డుచెన్ మస్కులర్ డిస్ట్రోఫీకి స్టెరాయిడ్ ఉపయోగించని చికిత్సకు ఆమోదం తెలిపింది. అంతేకాదు ఈ సమస్యలను ఎలా పరిష్కరిస్తారో లేదా ఉత్పత్తులు చట్టాన్ని ఉల్లంఘించలేదని తాము భావిస్తున్నట్లు వివరిస్తూ అందుకు తగిన సమాచారాన్ని అందించాలని.. తాము ఇచ్చిన నోటీసు అందుకున్న 15 రోజులలోపు ఈ కంపెనీ యాజమాన్యం ప్రతిస్పందించాలని కంపెనీలను కోరింది. ఇప్పటికే ఉత్పత్తి చేసిన మెడిసిన్స్ ను స్వాధీనం చేసుకోవడం లేదా ఉల్లంఘించే ఉత్పత్తుల తయారీని, పంపిణీని నిలిపివేయాలని సదరు కంపెనీలను కోరుతోంది. అంతేకాదు ఇందుకు సంబంధించిన కోర్టు ఆర్డర్‌తో సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మైక్రోడెర్మాబ్రేషన్ ఉత్పత్తులనులోకి ప్రవేశించకుండా, వినియోగదారుల వద్దకు చేరకుండా ఆపడానికి ఈ కంపెనీలలో కొన్నింటిని హిట్ లిస్ట్ లో ఉంచినట్లు పేర్కొంది.

## ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగితే అనేక వ్యాధులు పరార్.. అద్భుతమైన హెూమ్ రెమిడీస్



ప్రస్తుతం చాలా మందిని అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. కొన్ని హెూమ్ రెమిడిస్ పాటించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అయితే ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తాగినట్లయితే శరీరంలోని కొన్ని సమస్యలు తొలగిపోతాయి. అల్లం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అన్ని వేళలా మందులు తీసుకునే బదులు, మీరు వంటగదిలోని కొన్ని వస్తువులపై ఆధారపడవచ్చు. అటువంటి పదార్థాలలో ఒకటి అల్లం. అల్లం అనేక పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, కాపర్, మాంగనీస్ పుష్కలంగా ఉన్నాయి. ఇందులో క్రోమియం, విటమిన్ సి, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ కూడా ఉన్నాయి. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడగలదు. మీరు టాన్సిల్ సమస్యలతో బాధపడుతుంటే మీకు అల్లం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. గొంతు నొప్పి నుండి టాన్సిలైటిస్ వరకు అన్నింటి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి. అలాగే ఇవన్నీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అల్లం రసం కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అల్లం రసం తాగడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం రసం మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మేలు చేస్తుంది.ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అల్లం రసం కలపండి. క్రమం తప్పకుండా తాగాలి. అప్పుడు తేడా మీకే అర్థమవుతుంది. మీరు రోజంతా చాలా ఉల్లాసంగా ఉండగలరు. అయితే మీరు నిద్రలేచి, ఖాళీ కడుపుతో ఈ అల్లం నీటిని తాగితే, మీరు కేవలం కొన్నింటితో బరువు తగ్గవచ్చు. అందుకే ఈరోజు నుండే అలవాటు చేసుకోండి. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. వీటిని అనుసరించే ముందు వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నాము.


## డయాబెటిస్ ఎన్ని రకాలు..

### ఎలా సంభవిస్తుంది? నివారణ చర్యలు ఏమిటి?



డయాబెటిస్ చాలా సాధారణ సమస్యగా మారుతోంది. నేడు ప్రతి ఇంట్లో ఒకరు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భారతదేశంలో ఈ సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. ఇప్పుడు యువత చిన్న వయస్సులోనే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాబెటిస్ అనేది చాలా తీవ్రమైన సమస్య. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుదల కారణంగా సంభవిస్తుంది. దానిని నియంత్రించకపోతే అది క్రమంగా శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రకారం, 2030 నాటికి భారతదేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రెట్టింపు అవుతుంది. మధుమేహం రావడానికి గల కారణాలను, దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం. మధుమేహం అంటే ఏమిటి? శరీరంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగినప్పుడు ఈ సమస్యను డయాబెటిస్ అంటారు. వాస్తవానికి, శరీరంలోని రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించే పని ఇన్సులిన్ ద్వారా జరుగుతుంది. ఇది ప్యాంక్రియాస్‌లో ఉత్పత్తి అవుతుంది. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ ఉత్పత్తి అయిన తర్వాత రక్తంలో ఉండే గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల క్లోమం తగినంత పరిమాణంలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోయినప్పుడు, శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరిగి మధుమేహం సమస్య ప్రారంభమవుతుంది. మధుమేహం రకాలు మధుమేహం ప్రధానంగా రెండు రకాలుగా విభజించబడింది: టైప్-1, టైప్-2 మధుమేహం. ప్యాంక్రియాస్‌లో ఏదైనా లోపం కారణంగా చిన్నతనం నుండి ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు, పిల్లవాడు టైప్-1 డయాబెటిస్‌కు గురవుతాడు. అతని శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవటం వలన అతని జీవితాంతం ఇన్సులిన్ ఇవ్వబడుతుంది. టైప్-2 మధుమేహం మన అనారోగ్య జీవనశైలి కారణంగా వయస్సు పెరిగేకొద్దీ వస్తుంది. కానీ ఈ రోజుల్లో యువత అనారోగ్య జీవనశైలి చిన్న వయస్సులోనే టైప్-2 డయాబెటిస్‌కు కారణం అవుతోంది. టైప్ 2 డయాబెటిస్‌కు కారణాలు అనారోగ్య జీవనశైలి ఒత్తిడి బయట జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం క్రమరహిత జీవనశైలి తక్కువ శారీరక శ్రమ ఊబకాయం మధుమేహం నివారణ జీవనశైలి మెరుగుదల ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవడం ఆహారంలో ఆకుపచ్చని కూరగాయలు, సీజనల్ పండ్లను తీసుకోవడం తగినంత నీరు తాగడం ఒత్తిడిని తగ్గించండి శారీరకంగా చురుకుగా ఉండటం రోజూ అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడం స్థూలకాయాన్ని నియంత్రిస్తుంది కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి వ్యాధులను నివారించడం బయట జంక్, ఫాస్ట్ ఫుడ్ తక్కువగా తినండి

## బీర్ తాగితే ఒంటికి చలువ చేస్తుందా..? కిడ్నీలో రాళ్లు కరుగుతాయా?



ఎండాకాలం వస్తే మద్యం ప్రియులు బీర్లు తెగ సేవిస్తారు. అదెంటి అంటే.. బీర్ తాగితే ఒంటికి చలవు చేస్తుందని చెబుతారు. కానీ ఇది ఎంతమాత్రం కరెక్ట్ కాదంటున్నారు డాక్టర్లు. అందుకు ఎలాంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవంటున్నారు. అంతేకాదు బీర్ తాగితే గుండెకు మంచిదనే ప్రచారాన్ని కూడా కొట్టి పారేస్తున్నారు. ఇక కొందరు బీర్ తాగడం వల్ల కిడ్నీల్లో రాళ్లు తగ్గుతాయని చాలామంది నమ్ముతారు. ఇది నిజం కాదని నెఫ్రోలాజిస్ట్‌లు నొక్కి చెబుతున్నారు. అయితే బీర్ తాగేవారు లావు అవుతారు అనడంలో కొంతమేర వాస్తవం ఉంది. అయితే బరువు పెరిగేందుకు ఇది మంచి పద్ధతి కాదు. ఒక గ్రాము ఆల్కాహాల్ సేవిస్తే 7 కేలరీలు శరీరానికి అందుతాయి. ఈ క్రమంలో బీర్ అధికంగా సేవిస్తే బరువు పెరుగుతారు. ఇక బీర్‌ను తలకు పట్టిస్తే.. షాంపులా వాడితే జుట్టు పెరుగుతుందన్నది మరికొందరి వాదన. జుట్టు కుదుళ్ల నుంచే బలంగా ఉండాలి. జుట్టుకు ఏదైనా రాసుకుంటే పెరుగుతుందనే దాన్ని సైన్స్ విశ్వసించదు అంటున్నారు డాక్టర్లు. ఆల్కాహాల్ కొద్ది మొత్తంలో తీసుకుంటే మంచిదని గతంలో పరిశోధనల్లో తేలింది. అయితే వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్.. జనవరిలో విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఎంత మొత్తంలో ఆల్కాహాల్ తీసుకున్నా కూడా అది ఆరోగ్యానికి చేటే అని వెల్లడించింది. ఆల్కాహాల్ సేవనం పలు రకాల క్యాన్సర్లకు కారణం అవుతుంది. అయితే బీర్ కాకుండా ఇతర రకాల ఆల్కాహాల్ తీసుకునే వారికి లివర్ 5 ఏళ్లలో దెబ్బతింటే, బీర్ తాగే వారికి 10 సంవత్సరాల్లో దెబ్బతింటుందని కొందరు డాక్టర్స్ చెబుతున్నారు.

# విశ్వేజి



## భోజనం చేశాక ఈ పనులు చేస్తున్నారా? అయితే డేంజర్!

ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాలు పాటించాలి. ఆహారాన్ని ఏ సమయంలో తినాలి? ఎంత మొత్తంలో తినాలి? తిన్న తర్వాత ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనేది ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలి. మనలో చాలామంది తిన్న తర్వాత ఏం చేయకూడదు అనేది తెలుసుకోకుండా ఏది పడితే అది చేస్తూ ఉంటాం. దీనివల్ల మన ఆరోగ్యం పాడవుతుంది. భోజనం చేశాక ఈ పనులు చెయ్యొద్దు భోజనం చేసిన తర్వాత మనం చేయకూడని పనులు చేస్తే అది మన జీర్ణ ప్రక్రియ పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే భోజనం తిన్న వెంటనే చేయకూడని కొన్ని పనులను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. భోజనం తిన్న వెంటనే చాలామందికి కాఫీ, టీ తాగే అలవాటు ఉంటుంది. ఇలా తిన్న తర్వాత కాఫీలు, టీలు తాగడం ఏమాత్రం మంచిది కాదు. %ూశ్రీంశీ =ఖుం% "ఏ బ్లడ్ గ్రూప్ వారికి ఎక్కువ వ్యాధులు వచ్చే అవకాశం ఉందో తెలుసా?" భోజనం చేశాక నిద్రపోతున్నారా? ఈ విధంగా చేస్తే మన శరీరంలో మనం తీసుకునే ఆహారంలో ఉన్న పోషకాలు శరీరం గ్రహించే శక్తి క్షీణిస్తుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతారు. ఇక భోజనం చేసిన తర్వాత నిద్రపోతే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీని వల్ల అజీర్ణం, గుండెలో మంట, నిద్రలేమి వంటి సమస్యలు వచ్చి ఇబ్బంది పడతారు. ఇక చాలామంది భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగుతారు. ఇది కూడా మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే ఈ పనులతో డేంజర్ భోజనం చేసిన అరగంట తర్వాత నీళ్లను తాగితే మంచిది. తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆహారం జీర్ణం కావడానికి మన బాడీలో సహకరించే ఎంజైమ్స్ తక్కువగా ఉత్పత్తి అవుతాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా డైజెస్ట్ కాదు. ఇక చాలామందికి తిన్న తర్వాత స్నానం చేసే అలవాటు ఉంటుంది. ఇది కూడా ఏమాత్రం మంచిది కాదు. భోజనం చేసిన వెంటనే స్నానం చేస్తే రక్త ప్రసరణలో మార్పులు వస్తాయి. దీనివల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. భోజనం చేశాక స్నానం, వ్యాయామం మంచిది కాదు అజీర్ణం, కడుపుబ్బరం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి భోజనం చేసిన వెంటనే స్నానం చేయడం ఏమాత్రం మంచిది కాదు. ఇక భోజనం చేసిన వెంటనే వ్యాయామం కూడా చేయకూడదు. ఇది కూడా మన జీర్ణ వ్యవస్థ పైన ఎఫెక్ట్ చూపిస్తుంది. కనుక భోజనం చేసిన తర్వాత వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.ం

# హెన్నా వాడుతున్నారా ?

# నల్లని మెరిసే జుట్టు కావాలంటే ఇవి చేర్చండి!




జుట్టు సంరక్షణలో హెన్నా (మెహందీ) అనేది ఒక పురాతన , శక్తివంతమైన సహజ ఔషధం. ఇది జుట్టుకు అద్భుతమైన రంగును ఇవ్వడమే కాకుండా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా సహజంగా ఎరుపు-గోధుమ రంగును కలిగి ఉంటుంది. అయితే, కొన్ని సహజ పదార్థాలను కలిపితే, మీరు మీ జుట్టుకు కావలసిన నలుపు రంగును పొందవచ్చు. అంతేకాకుండా, ఈ సహజ హెన్నా ప్యాక్ మీ జుట్టుకు అదనపు మెరుపును కూడా అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన హెన్నాను ఉపయోగించడం మీ జుట్టు ఆరోగ్యానికి ఎల్లప్పుడూ ఉత్తమమైనది. నలుపు , మెరిసే జుట్టును సహజంగా పొందడానికి హెన్నా హెయిర్ ప్యాక్‌లో కలపాల్సిన ముఖ్యమైన పదార్థాల గురించి తెలుసుకుందాం.. ఉసిరికాయ (ఆమ్లా): ఉసిరికాయ జుట్టు సంరక్షణలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఉసిరికాయ జుట్టును నల్లగా చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. హెన్నాలో ఉసిరికాయ పొడిని కలపడం వల్ల, జుట్టు యొక్క సహజ నలుపు రంగు మరింత మెరుగుపడుతుంది. అంతేకాకుండా, ఉసిరికాయ జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చుండ్రును తగ్గిస్తుంది. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. హెన్నా ఎరుపు-గోధుమ రంగును ఇస్తే, ఇండిగో పొడి నీలి రంగును అందిస్తుంది. హెన్నా , ఇండిగో పొడిని కలిపి ఉపయోగించడం ద్వారా, మీరు మీ జుట్టుకు కావలసిన ముదురు నలుపు రంగును పొందవచ్చు. ఇండిగో పొడి జుట్టును రంగు వేయడమే కాకుండా, జుట్టును మృదువుగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు యొక్క ఆకృతిని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు చిట్లడాన్ని తగ్గిస్తుంది. కాఫీ పొడి: కాఫీ పొడి సహజంగా జుట్టుకు గోధుమ లేదా ముదురు గోధుమ రంగును ఇవ్వడానికి ఉపయోగిస్తారు. హెన్నాలో కాఫీ పొడిని కలపడం వల్ల, హెన్నా యొక్క ఎరుపు రంగు తటస్థీకరించబడుతుంది . జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. కాఫీ పొడి జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడానికి కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తుంది . జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, కాఫీ పొడి జుట్టుకు ఒక ప్రత్యేకమైన సువాసనను అందిస్తుంది. %ూశీఖవతీవఽ దీఎ% టీ పొడి కషాయం (టీ డికాక్షన్): టీ పొడి కషాయం హెన్నా ప్యాక్ కోసం ఒక ముఖ్యమైన ద్రవ ఆధారం. సాధారణ నీటికి బదులుగా టీ పొడి కషాయాన్ని ఉపయోగించడం వల్ల, హెన్నా యొక్క రంగు విడుదల మరింత మెరుగుపడుతుంది . నలుపు రంగు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. టీ పొడి కషాయం జుట్టును నల్లగా చేయడమే కాకుండా, జుట్టుకు ఒక సహజమైన మెరుపును కూడా అందిస్తుంది. ఇది చుండ్రును తగ్గించడానికి మరియు, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. స్ట్రాంగ్ టీ డికాక్షన్ కోసం బ్లాక్ టీ లేదా కాఫీ టీ పొడిని ఉపయోగించవచ్చు.నిమ్మరసం: నిమ్మరసం హెన్నా ప్యాక్‌లో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది హెన్నా యొక్క రంగు విడుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ హెన్నా ఆకుల నుండి రంగును సమర్థవంతంగా విడుదల చేస్తుంది, ఇది జుట్టుకు మరింత ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. అంతేకాకుండా, నిమ్మరసం చుండ్రును తగ్గించడానికి, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందిస్తుంది. అయితే, నిమ్మరసం సున్నితమైన చర్మం కలిగిన వారికి చికాకు కలిగించవచ్చు, కాబట్టి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించండి. హెన్నా హెయిర్ ప్యాక్ తయారీ విధానం: ఒక ఇనుప పాత్రలో హెన్నా పొడిని తీసుకోండి. మీకు జుట్టు పొడవును బట్టి హెన్నా పొడి మొత్తాన్ని నిర్ణయించుకోండి. అందులో ఉసిరికాయ పొడి, ఇండిగో పొడి, కాఫీ పొడిని కలపండి. మీరు ఎంత నలుపు రంగును కోరుకుంటున్నారో దాని ప్రకారం ఈ పొడుల మోతాదును సర్దుబాటు చేసుకోవచ్చు. ముదురు నలుపు కోసం ఇండిగో పొడిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించండి. టీ పొడి కషాయాన్ని వేడి చేసి, కొద్దిగా చల్లారనివ్వండి. వేడి టీ కషాయాన్ని పొడి మిశ్రమంలో కొద్ది కొద్దిగా కలుపుతూ ఉండలు లేకుండా పేస్ట్‌లా తయారు చేసుకోండి. చివరగా, కొద్దిగా నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా లేదా కనీసం 8 గంటలు నానబెట్టండి. నానబెట్టడం వల్ల పదార్థాలన్నీ కలిసి హెన్నా రంగు బాగా విడుదల అవుతుంది. హెన్నా హెయిర్ ప్యాక్ ను ఎలా ఉపయోగించాలి: హెన్నా ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేసే ముందు మీ జుట్టును శుభ్రం చేసుకోండి. నూనె లేదా క్రీమ్ లేకుండా జుట్టు పొడిగా ఉండాలి. చేతులకు గ్లోవ్స్ వేసుకొని, బ్రష్ లేదా చేతితో హెన్నా పేస్ట్‌ను జుట్టు కుదుళ్ల నుండి చివర్ల వరకు బాగా పట్టించండి. జుట్టు మొత్తానికి సమానంగా అప్లై చేయాలి. హెన్నా ప్యాక్‌ను కనీసం 2-3 గంటలు జుట్టుపై ఆరనివ్వండి. మీరు రంగును బట్టి సమయాన్ని పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. గోరువెచ్చని నీటితో హెన్నాను శుభ్రం చేసుకోండి. షాంపూ ఉపయోగించకుండా నీటితో మాత్రమే కడగాలి. హెన్నా రంగు పూర్తిగా జుట్టుకు పట్టడానికి 24 గంటలు పడుతుంది, కాబట్టి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేయవచ్చు. ఈ సహజ పదార్థాలను ఉపయోగించి తయారుచేసిన హెన్నా హెయిర్ ప్యాక్ మీ జుట్టుకు సహజమైన నలుపు రంగును , మెరుపును అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన ఈ పద్ధతిని ప్రయత్నించడం మీ జుట్టు ఆరోగ్యానికి, అందానికి చాలా మంచిది. క్రమం తప్పకుండా ఈ హెన్నా ప్యాక్‌ను ఉపయోగించడం వల్ల, మీ జుట్టు ఆరోగ్యంగా, నల్లగా , మెరిసేలా ఉంటుంది.

## ఐచర్మ సౌందర్యాన్ని పెంచే కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలివే!




యవ్వనంగా ఉండాలని, అందంగా కనిపించాలని ఎవరు మాత్రం కోరుకోరు. ప్రతి ఒక్కరు చర్మ సౌందర్యంతో అందంగా ఉండాలని కోరుకుంటారు. అటువంటివారు చర్మ సౌందర్యానికి ఎటువంటి ఆహారాలు తీసుకోవాలో తెలుసుకోవాలి. మన చర్మం నివారింపును సంతరించుకోవాలంటే యవ్వనంగా కనిపించాలంటే చక్కని మెరుపును సొంతం చేసుకోవాలంటే కొల్లాజెన్ ఎంతో అవసరం. కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలు ఇది మన చర్మాన్ని వృద్ధాప్యం రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్యం రాకుండా అనేక సౌందర్య సాధనాలను మనం ఉపయోగిస్తాం కానీ వాటికంటే సమతుల్యమైన ఆహారం, కొల్లాజెన్ పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది. అటువంటి ఆహారాలలో కొన్ని ఆహారాలను మనం తెలుసుకుందాం. %ూశ్రీంశీ =ఖుం% పాక్‌లో మారణహోమం: 20 మంది సైనికులు మృతి- ఇంటర్నెట్ బంద్? అవకాడో అవకాడో పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పుష్కలంగా ఉంటాయి. అధిక సల్ఫర్, జింక్ కూడా ఉంటాయి. ఇది కొల్లాజన్ విచ్ఛిన్నతను నివారించడంలో సహాయపడుతుంది మన స్కిన్ టోన్ ను నిర్వహిస్తుంది ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. డ్రై ఫ్రూట్స్ బాదంపప్పు, వాల్నట్, జీడిపప్పు, అవిసె గింజలు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడడానికి, కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో దోహదం చేస్తాయి. వీటిని నిత్యం మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే చర్మం ముడతలు రాకుండా ఉంటుంది. ఆకుకూరలు, బ్రోకలీ బచ్చలి కూర బ్రోకలీ వంటి క్లోరోఫిల్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల కొల్లాజెన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి చర్మం యొక్క స్థితిస్థాపకతను పెంచి ముడతలను నివారిస్తాయి. సిట్రస్ పండ్లు నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రో కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో సహాయం చేస్తుంది. ఇది కొల్లాజెన్ గ్రహించే శరీర సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది. టమాటాలు, గుడ్లు టమాటాలలో కూడా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మన చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతుంది. కొల్లాజన్ ఉత్పత్తికి ప్రోత్సాహాన్ని అందించి రక్షిస్తుంది. అంతేకాదు కోడిగుడ్లలో కూడా సల్ఫర్, ప్రోలిన్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతునిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని రక్షించడానికి దోహదం చేస్తాయి.

# మార్కెట్

## కొనుగోలుదారులకు షాక్.. పసిడి ధర మళ్లీ పెరిగింది..!


### తులం ఎంత పలుకుతుందంటే..?

పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ఇటీవల వరుసగా మూడురోజుల పాటు తగ్గుతూ వచ్చిన ధరలు మంగళవారం స్వల్పంగా పెరిగాయి. దేశ రాజధానిలో తులం బంగారం ధర రూ.88,790కి చేరింది. బంగారం ధరలను పెరిగిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.40 పెరిగి తులానికి రూ.88,790కి పెరిగింది. ఇక 22 క్యారెట్స్ స్వర్ణం ధర సైతం రూ.40 పెరిగి రూ.80,390కి చేరింది. ఇక వెండి ధర రూ.350కి తగ్గి.. కిలో రూ.98,900కి చేరుకుంది. గ్లోబల్ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్స్‌కు 19.30 డాలర్లు పెరిగి 2,918.70కి చేరుకుంది. స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 0.82శాతం పెరిగి.. 2,912.43 డాలరకు చేరింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. డాలర్ ఇండెక్స్ బలహీనపడడంతో బంగారం ధరలు పెరిగాయన్నారు. యూఎస్‌లో సుంకాల ఆందోళనలు ఆర్థిక అనిశ్చితిని సూచిస్తున్నాయన్నారు. దాంతో సురక్షితమైన పెట్టుబడికావడంతో బంగారం కొనుగోళ్లు బలంగా ఉన్నాయన్నారు. ఈటీఎఫ్ ఇన్‌ఫ్లోలు బుల్లిష్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. ఆసియా మార్కెట్‌లో కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ ఔన్స్‌కు 1.44శాతం పెరిగాయి. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ విశ్లేషకుడు సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. బులియన్ మార్కెట్ పెట్టుబడిదారులు ట్రంప్ సుంకాలను నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. సమీప భవిష్యత్‌లో సుంకాల యుద్ధం ఎలాంటి రూపాన్ని తీసుకుంటుందో అంచనా వేసేందుకు పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక దేశంలోని వివిధ నగరాల్లో బంగారం ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,200 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి రూ.87,490 పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ పుత్తడి రూ.80,200 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.87,490కి చేరింది. తెలంగాణలోని హైదరాబాద్‌తో పాటు ఏపీలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక వెండి ధర కిలోకు రూ.1,07,000 పలుకుతున్నది.

## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

### దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి

### ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన



న్యూయార్క్ : అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

# ఆంధ్రప్రదేశ్

## నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం కెనాళ్ల ప్రారంభం

**వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లింపు**

**జలవనరులశ్శాఖ మంత్రి రామానాయుడు వెల్లడి**

అమరావతి : ఆగస్టు నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాళ్లను ప్రారంభించి నీరందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడించారు. గొడ్డలి పార్టీ ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగానికి ప్రస్తుతం పునర్జీవం పోస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో 77 శాతం పనులు పూర్తయ్యాయని, ఆ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగానూ తీర్చిదిద్దుతామని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు రివర్ బేస్డ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నీటిని ఈ నెలాఖరులోగా అనకాపల్లికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు పుష్కలంగా నీరందుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లు, ఇతర పారిశ్రామిక అవసరాలకు మూడు టీఎంసీల నీటిని లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అందిస్తే సరిపోతుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ ప్రాధాన్యంగా భావిస్తున్న 36 ప్రాజెక్టులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటికి మాత్రమే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## కృష్ణా డెల్టా అన్నదాతల ఆగ్రహం

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరులో రాస్తారోకో**

**సాగునీరు విడుదల చేయకపోవడంపై వరి నారుతో రైతులు నిరసన**

**భూములు బీళ్లు - కృష్ణా డెల్టా రైతులకు కన్నీళ్లు..**

ఏలూరు ఆగస్టు 14 : కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ లో శుక్రవారం సాగునీటి కోసం రాస్తారోకో చేపట్టారు. ముందుగా వరి నారుతో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించాలని, పంటల సాగుకు అవకాశం కల్పించాలని, రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో ఏలూరు, పెదపాడు, దెందులూరు మండలాల్లోని 58వేల ఎకరాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం,ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత 20 రోజులుగా రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఎకరాకు రూ.10 వేలు నుండి రూ.15 వరకు అప్పులు చేసి వరి నారుమళ్ళు, కొన్ని చోట్ల నాట్లు వేసారని చెప్పారు. అత్యధిక మంది సాగుదారులు కౌలు రైతులు, పేద రైతులేనన్నారు. కృష్ణా డెల్టాకు సాగునీరు ఇవ్వకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో గోదావరి నీళ్లను తేలప్రోలు వరకు కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లను అందించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. పట్టిసీమ నీళ్లను కృష్ణా డెల్టాకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి సైతం ప్రకటిస్తున్నారని,కె.ఈ కెనాల్ కు నీరు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు మండలం పరిధిలోని 10 వేల ఎకరాల కృష్ణా ఆయకట్టుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి కాలువపై ఏలూరు తూర్పు లాకులు వద్ద మోటార్లు పెట్టి నీరు తోడి సాగునీరు అందించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు వేసిన వరి నారుమళ్ళు, నాట్లు వేసిన చేలను కాపాడాలని, వరి సాగుకు అవకాశం కల్పించాలన్నారు. గోదావరి, కృష్ణా ప్రధాన కాలువల్లో నీరు పారుదల లేకపోవడం యుద్ధ ప్రాతిపదికన కాలువలు బాగు చేసే పనులు చేయించాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. సాగునీరు ఇచ్చేవరకు రైతుల పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కృష్ణా డెల్టా రైతులకు సీపీఎం మద్దతు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు, నగర కార్యదర్శి పి.రవికుమార్ మాట్లాడుతూ సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. రాస్తారోకో అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇరిగేషన్ ఎస్.ఈ కార్యాలయంలో ఉప పరివేక్షక ఇంజనీర్ పి. ధనుంజయులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు వాడవల్లి రామారావు, పైడిపాటి భాస్కరరావు, తలారి జయరాజు, చిన్ని పోతురాజు, మారుమూడి సువర్ణ రాజు, పుట్టి దుర్గాప్రసాద్, కొమ్మన సాంబశివరావు, కోన శ్రీనివాసరావు, బి.రాంబాబు,ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి బీవీఎల్ఎన్ చక్రవర్తికి ఘన వీడ్కోలు

అమరావతి,ఆగస్టు 14 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి బీవీఎల్ఎన్ చక్రవర్తికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ సమక్షంలో ఘన వీడ్కోలు పలికారు.హై కోర్టు న్యాయమూర్తి బీవీఎల్ఎన్ చక్రవర్తి పదవీ విరమణ చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని హైకోర్టు మొదటి కోర్టు హాల్లో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి నిబద్ధత కలిగిన న్యాయమూర్తని కొనియాడారు.జస్టిస్ చక్రవర్తి తన పదవీ కాలంలో అనేక కీలకమైన తీర్పులను వెలువ రించారని న్యాయ వ్యవస్థకు విశేష సేవలందించారని అభినందించారు.ఐటీ రంగంలో ప్రభజనం సృష్టించిన సత్యం కంప్యూటర్స్ కుంబకోణం కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా చారిత్రాత్మక తీర్పును ఇచ్చారన్నారు.ప్రధాన నిందితుడితో పాటు 10 మందికి 7 సంవత్సరాల శిక్షను విధించి కీలకమైన తుది తీర్పును వెలువరించారని వివరించారు.జస్టిస్ చక్రవర్తి సివిల్, క్రిమినల్ మరియు పబ్లిక్ సర్వెంట్ మిస్‌కండక్ట్ వంటి అనేక కేసులను విచారించారని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో నిత్యాన్నదానం

యాదగిరిగుట్ట,ఆగస్ట్14 : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా పాలక మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మొత్తం 26 అంశాలకు ఆమోదం తెలిపింది. కొండపై దీక్షాపరుల, నిత్యకల్యాణ మండపాల ఏర్పాటు, మెట్ల మార్గంలో షెడ్లు, వేద పాఠశాల, గోశాల, రాయగిరి వద్ద భారీ కమాన్ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. రోజూ 2వేల మంది భక్తులకు అన్నదానం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. ఆర్జిత సేవలు, నిత్య కైంకర్యాలకు టీసీఎస్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ సౌకర్యం కల్పించేందుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. భక్తుల కోసం ప్రత్యేక సబ్ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. కొండ చుట్టూ ప్రధాన కూడళ్ల వద్ద రాతి విగ్రహాల ఏర్పాటు, తులసి కాటేజీలో రెండు కల్యాణ కట్టల నిర్మాణానికి ట్రస్ట్ బోర్డు ఆమోదం ముద్ర వేసింది. దాతల కోసం కొండపై ప్రత్యేక కార్యాలయం, గిరిప్రదక్షిణ మార్గంలో సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# అసెంబ్లీకి రాకుండా సమస్యలపై ఎలా మాట్లాడుతారు?

**ఎపిపిఎస్సీ వ్యవహారంపై ఎందుకు నోరు మెదపడం లేదు**

**వైసిపికి విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నలు**



విజయవాడ : అసెంబ్లీకి హాజరుకాని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలపై ఎలా మాట్లాడతారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నించారు. అసెంబ్లీకి రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే జగన్ అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. విజయవాడ ఆటోనగర్‌లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్‌రావు, శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్యతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వంటి మహానుభావుడి పేరుతో ఏర్పడిన జిల్లాలో టీడీపీ జిల్లా కార్యాలయానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధతో పాటు పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. మరో ఏడు, ఎనిమిది నెలల్లో కార్యాలయాన్ని పూర్తిచేసి కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి సొంత కార్యాలయం ఉండాలన్నది పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశయమని చిన్ని తెలిపారు. పార్టీ కార్యాలయాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, నాయకులు ప్రతిరోజూ కార్యకర్తలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలన్నదే వారి ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయని చెప్పారు. ఏపీపీఎస్సీలో అక్రమాలు జరిగాయన్న అంశంపై ప్రభుత్వం విచారణ జరిపి వివరాలను వెలుగులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాల్సి ఉందని ఎంపీ చిన్ని అన్నారు. ఇప్పటికే కమిషన్ నివేదిక కూడా అందిందని పేర్కొన్నారు. ఈ అంశంపై చర్చను పక్కదారి పట్టించేందుకు డీఎస్సీ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. డీఎస్సీ అంశాన్ని ముందుకు తీసుకొచ్చినా ఏపీపీఎస్సీపై చర్చ నుంచి తప్పించుకోలేరని అన్నారు. నారా లోకేష్, పవన్‌కల్యాణ్ కూడా ఏపీపీఎస్సీ వ్యవహారంలో వాస్తవాలను నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారని తెలిపారు. అసెంబ్లీలో ఈ అంశంపై సమగ్ర చర్చ జరగాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమకు డీఎస్సీ ద్వారా జరిగిన న్యాయంపై స్వచ్ఛందంగా ఉద్యమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. కర్నూలులో జరిగిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. విజయవాడలోనూ ఉపాధ్యాయులు సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారని విజయవాడ ఎంపీ చిన్ని తెలిపారు. ఉపాధ్యాయుల ఉద్యమాలను చూసైనా జగన్ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. గతంలో అసెంబ్లీకి సక్రమంగా హాజరు కాలేదని, ఇప్పుడు కూడా శాసనసభకు దూరంగా ఉంటున్నారని చిన్ని విమర్శించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించకుండా బయట రాజకీయ విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రతిపక్షంగా ప్రజల తరఫున సభలో ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై చర్చ జరగకుండా డీఎస్సీ అంశంతో దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే గమనిస్తారని చిన్ని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ నూతన కార్యాలయం నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లా పార్టీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా, కార్యకర్తలకు అందుబాటులో ఉండే వేదికగా పనిచేస్తుందని తెలిపారు.

## మంచిని చెడుగా చూపడమే వైసిపి నైజం

**ఐదేళ్లు డిఎస్సీ నిర్వహించకుండా ఏం చేశారు**

**వైకాపా తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే యరపతినేని**

గుంటూరు,ఆగస్ట్14 : డీఎస్సీలో అక్రమాలు జరిగాయని నానాయాగీ చేసి.. మంచిని చెడుగా చూపడమే వైకాపా నైజమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు విమర్శించారు. గుంటూరు లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సీఎంగా ఇప్పటి వరకూ 1.96లక్షల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చారని తెలిపారు. ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా, ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వకుండా వైకాపా ఈ విషయంపై మాట్లాడటం నిరుద్యోగుల్లో అనుమానాలు రేకెత్తించటమేనని అభిప్రాయపడ్డారు. 1994లో కాంగ్రెస్‌కు 26 సీట్లు వచ్చినా ఆ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారని, 2019లో తెదేపాకు 23 వచ్చినా ప్రజల కోసం శాసనసభలో మాట్లాడామని గుర్తు చేశారు. జగన్ మాత్రం.. అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారాని ఎద్దేవా చేశారు. చంద్రబాబుని అసెంబ్లీలో అవమానించినా తట్టుకుని ప్రజల కోసం ఉన్నారని తెలిపారు. తాము వస్తే రప్పా రప్పా అంటూ వైకాపా నేతలు డైలాగులు చెబుతున్నారని... వాళ్లు మళ్లీ వచ్చేది లేదన్నారు. ఆ పార్టీ ఓ జాతీయ పార్టీలో విలీనం కావటం ఖాయమని వ్యాఖ్యానించారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిపై విషం చిమ్మటం, ఉత్తరాంధ్ర రాయలసీమల్లో పరిశ్రమలు వస్తుంటే అడ్డుకోవటం... ఇవన్నీ చూశాక జనం వైకాపాకు ఎందుకు ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. రోజూ ఎక్కడ శవం దొరుకుతుందా అని వారు ఎదురు చూస్తున్నారని యరపతినేని సెటైర్లు గుప్పించారు. పరామర్శల పేరుతో వైసీపీ నేతలు వ్యవస్థలను ధ్వంసం చేసి, ప్రజలను పోలీసులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. రప్పా రప్పా అని నరికి 11కు వచ్చారని.. ఇంకా ఏం నరుకుతారని ప్రశ్నించారు. రప్పా రప్పా అని ఫ్లెక్సీలు ఎందుకని యరపతినేని శ్రీనివాసరావు నిలదీశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ , లోకేశ్‌లను ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. దళిత మహిళా హోంమంత్రిగా ఉంటే అవమానరుస్తారా..? అని ఫైర్ అయ్యారు. రాజకీయాల్లో కూడా ఓ లిమిట్ ఉంటుందని తెలిపారు. లిమిట్ దాటితే తాము చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. వైసీపీ హయాంలో హత్యా రాజకీయాలను పెంచి పోషించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అలాంటి వాటికి దూరంగా ఉందని స్పష్టం చేశారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శిస్తా అనే పేరుతో జగన్ ఐదు గంటల పాటు ప్రదర్శన చేశారని యరపతినేని విమర్శించారు. విరూపాక్షను అరెస్టు చేయొద్దని.. నోటీసులు ఇవ్వాలని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మరి నంద్యాలలో చంద్రబాబుకు నోటీసు ఇవ్వకుండా ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. ఇంత వింత పోకడ పోయినోళ్లు వ్యవస్థలో మనుగడ లేకుండా పోయారని విమర్శించారు. వైసీపీ కూడా కాలగర్భంలో కలిసి పోతుందని యరపతినేని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.

## తాడేపల్లిగూడెం పట్టణంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

తాడేపల్లిగూడెం, ఆగస్టు 14 : తాడేపల్లిగూడెం పట్టణంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రధాన రహదారి గుండా ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ..స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రగతిఫదంలో పయనిస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ తదితరులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్లుగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. మహనీయుల స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాలని కోరారు. బిజెపి నర్సాపురం పార్లమెంటరీ మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగం ఫలితంగా నేడు భారతదేశనీ ప్రగతి పదంలో నడుస్తోందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు చేసిన మహనీయులను విలన్గా చిత్రీకరించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించారని ధ్వజమెత్తారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి నేటి తరానికి భావితరాలకు వాటిని అందిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి పట్టణం అధ్యక్షులు దువ్వా శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ తదితరులు మాట్లాడగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, నవీన్,పెదపోలు వీర రాఘవులు, తెలుగు దేశం నాయకులు మైలవరపు రాజేంద్ర ప్రసాద్, మద్దిపాటి ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు. శశి, వాసవి ఇంజినీరింగ్ కళాశాల, జి ఎం ఆర్, శ్యామల జూనియర్ కళాశాల ల విద్యార్థులు భారీ ఎత్తున మువ్వన్నెల జండాలు చేతబూని వందేమాతరం నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ సెంటర్ నుంచి శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది తాడేపల్లిగూడెం పట్టణంలో బిజెపి ర్యాలీని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భారతమాతకు పుష్పాంజలి ఘటించి లాంచనంగా ప్రారంభించారు.

## పోలవరం సివిల్ వర్క్స్ 90 శాతం పూర్తయ్యాయి.

**వెలిగొండ నిర్వాసితులకు నెలాఖరులోగా 600కోట్లు ఇస్తాం.**

**విశాఖలో డేటాసెంటర్లకు 3 టిఎంసిల గోదావరి జలాలు.**

**36 ప్రాజెక్టుల నెలవారీ వర్క్ ప్రోగ్రెస్ ఇవ్వాలని సిఎం ఆదేశం**

**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు.**

అమరావతి, ఆగస్టు 14 : పోలవరం,వెలిగొండ ప్రాజెక్టు లతో పాటు మొత్తం 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు, ఐడిసి లిఫ్ట్ స్కీం, వంటి అంశాలతో పాటు, ఎల్ నినో వంటి సందర్భంలో త్రాగునీటి అవసరాల నిమిత్తం ఏ రకంగా ప్రణాళిక తీసుకుంటున్నాం అనే అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్షా సమావేశంలో చర్చించడం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అమరావతి సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు సివిల్ వర్క్ 90% పూర్తయ్యాయని, భూసేకరణ 94% పూర్తిచేశామని, అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులకు తరలింపు 52% పూర్తయిందని, ఇలా మొత్తం పోలవరం ప్రాజెక్టు ఇప్పటి వరకు 77% పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. మిగిలిన బ్యాలెన్స్ పనులు కూడా త్వరితగతిన, అంటే ఇచ్చినటువంటి షెడ్యూల్ ప్రకారమే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో ముఖ్యంగా ఆర్ అండ్ ఆర్, అదేవిధంగా భూసేకరణకు సంబంధించి,కాలనీలకు సంబంధించిన పనులు డిసెంబర్ నాటికి పూర్తయ్యే విధంగా అంటే ప్రాజెక్టును ప్రారంభించడానికి ఆరు నెలలు ముందుగానే ఒక షెడ్యూల్ ని కూడా రూపొందించుకుని, ఆ షెడ్యూల్ ప్రకారం ఆర్ అండ్ ఆర్, భూసేకరణ, కాలనీలు పూర్తి కావాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా పోలవరం అనేది ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుగానే కాదు, భవిష్యత్తులో ఒక టూరిజం హబ్ గా కూడా చేసేవిధంగా, 10,000 ఎకరాలతో రేడియల్ సర్వే చేసి, అభివృద్ధి చేయడంతో పాటు, పోలవరం స్పిల్ వే కి సంబంధించి బ్యూటిఫికేషన్, అదేవిధంగా కనెక్టివిటీ బ్రిడ్జ్ ని కూడా ఐకానిక్ మోడల్ లో తయారు చేసుకోవడం, హైవేస్ కనెక్టివిటీ గాని, పోలవరం ప్రాజెక్ట్ నుంచి భద్రాచలం వరకు కూడా రివర్ బేస్డ్ టూరిజాన్ని అభివృద్ధి వంటి అంశాలపై చర్చించడం జరిగిందని అన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధునిక హంగులు

**ఫైర్ ఫైటిగ్ వాహనాలను ప్రారంభించిన సిఎం**

అమరావతి,ఆగస్ట్14 : రాష్ట్ర అగ్నిమాపకశాఖలోకి మరికొన్ని ఆధునిక వాహనాలు రానున్నాయి. తాజాగా 58 ఆధునిక ఫైర్ ఫైటిగ్ వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. 25 అధునాతన వాహనాలు.. 20 వాటర్ బౌజర్లు.. 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటిగ్ వాహనాలను లాంచ్ చేశారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా 25 అధునాతన ఫైర్ ఫైటిగ్ వాహనాలను అగ్నిమాపక శాఖ సమకూర్చుకుంది. భారీ అగ్నిప్రమాదాల్లో మంటలను అదుపు చేయడానికి అవసరమయ్యే నిరంతర నీటి సరఫరాకు 20 వాటర్ బౌజర్లు కొనుగోలు చేసింది. ఇరుకైన, రద్దీ ప్రాంతాల్లోకి వేగంగా చేరుకునేలా 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటిగ్ వాహనాలు పనిచేస్తాయి. తొలి దశలో ఇప్పటికే రూ.33 కోట్లతో 65 ఫైర్ ఫైటిగ్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వాహనాల ప్రత్యేకతలను అధికారులు సీఎంకు వివరించారు. కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకట రమణ, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీని ఛాలెంజీగా తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలి.


దెందులూరు, ఆగస్టు 14 : "ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన దెందులూరులో గ్రామసభను నిర్వహించారు.జిల్లా కలెక్టరుతో పాటు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం. జె.అభిషేక్ గౌడ తదితరులు పాల్గొన్నారు. మండల ప్రజాపరిషత్తు కార్యాలయ సమావేశమందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. పజలు నుండి అర్జీలను స్వీకరించారు. మొదటి, రెండవ విడతలు జరిగిన ప్రత్యేక పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు పరిష్కార ప్రగతిని శాఖలు వారీగా సమీక్షించి, పరిష్కారంలో వెనుకబడిన అధికారులుపై జిల్లా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యి, ప్రజలు సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. స్వీకరించిన అర్జీలుపై నిర్ణీత సమయంలోగా పరిష్కారం చేసి, నివేదికలు, ఫొటోస్ తో సహా వచ్చే సమావేశానికి హాజరు కావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ప్రజలకు మరింత చేరువకావాలని, పరిష్కారం కాని సమస్యలుపై అర్జీదారులకు సరైన కారణాలను వివరించాలని పేర్కొన్నారు. స్వీకరించిన అర్జీలు పట్ల కాలయాపన, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రతిష్టాత్మక 'ఇండియన్ పోలీస్ మెడల్'కు సయ్యద్ మహబూబ్ బాషా ఎంపిక

అమరావతి, ఆగస్టు 14 : రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో విశిష్ట, ప్రశంసనీయమైన సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ ర్యాంక్) సయ్యద్ మహబూబ్ బాషాను భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'ఇండియన్ పోలీస్ మెడల్' కు ఎంపిక చేసింది. విధి నిర్వహణ పట్ల అసాధారణమైన అంకితభావం, నిబద్ధత, నిష్కళంకమైన నిజాయితీ ఇంకా ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యాన్ని కనపరించినందుకు అత్యున్నతమైన జాతీయ 'ఇండియన్ పోలీస్ మెడల్' పురస్కారంతో సత్కరించనున్నారు. సయ్యద్ మహబూబ్ బాషా 1998లో పోలీసు శాఖలో చేరి, ప్రజారక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ , సంస్థాగత శ్రేష్ఠతకు అంకితమై విశేష సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమిలో అసిస్టెంట్ కమాండెంట్ / డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పోలీసు అధికారుల శిక్షణ, పరిపాలనా వ్యవహారాలలో కీలక పాత్ర పోషిస్తున్నారు.


క్రైమ్ న్యూస్ Crime News తెలుగు దిన పత్రిక





## మూడు రోజులు ఎవరితో కమ్యూనికేషన్ లేదు

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.





## 16న ఇరుముడి ప్రీరిలీజ్ వేడుక

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆగస్టు 16న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వేదికగా 'ఇరుముడి' ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మల్లెపూల పల్లకి' పాటను విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.



## ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.





## విశ్రాంతిని ఎంజాయ్ చేస్తున్న రష్మిక

టాలీవుడ్ ప్రముఖ నటి రష్మికా మందన్నా ప్రస్తుతం గాయం కారణంగా సినిమాలకు దూరంగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ రెస్ట్ సమయంలో తన ఆలోచనల్లో వచ్చిన మార్పుల గురించి ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఎప్పుడూ తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో బిజీగా గడిపేవారికి, ఒక్కసారిగా పనులు ఆపేసి విశ్రాంతి తీసుకోవడం మొదట్లో చాలా భయంగా అనిపిస్తుందని రష్మిక తెలిపారు. అయితే, తప్పనిసరి పరిస్థితుల్లో అలా విశ్రాంతి తీసుకోవాల్సి వస్తే.. గతంలో అలా పిచ్చివాళ్లలా పనుల వెనకే పరిగెత్తిన దినాలు ఇప్పుడు తలచుకుంటే మరింత భయంగా అనిపిస్తాయని, బహుశా జీవితం అంటే ఇదేమో అని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి అలారాలు పెట్టుకోకుండా శరీరం కోరిన సమయానికి లేవడం, రోజుకు రెండు పూటల మితంగా భోజనం చేయడం, తన పెంపుడు కుక్క 'ఆరా'తో సమయం గడపడం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పుస్తకాలు చదవడం, పజిల్స్ చేయడం, ఇష్టమైన షోలు చూడటంతో పాటు పాత ఫోటోలు, వీడియోలను నెమరువేసుకుంటూ ప్రశాంతంగా గడుపుతున్నానని చెప్పారు. ఈ కష్టకాలంలో తాను త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ అభిమానులు, శ్రేయోభిలాషులు పంపిస్తున్న ప్రార్థనలకు, చూపుతున్న ప్రేమానురాగాలకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' చిత్ర షూటింగ్‌లో భాగంగా ఒక డ్యాన్స్ సీక్వెన్స్ చేస్తుండగా రష్మిక తుంటి భాగంలో గాయమైంది. వైద్యుల సూచన మేరకు ఆమె కొన్ని వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి రావడంతో ప్రస్తుతం పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు.



## ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమః శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

## పింక్ సినిమా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా : కీర్తి కుల్హారి

పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులం దరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటా యో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com